ANDHRAJYOTHY

ఆంధ్రజ్యోతి

రాజన్న సిరిసిల్ల

5★★★ జిల్లా వార్తలు

శనివారం 10 ఆగస్టు 2024



బీమాకు వయస్సు అడ్డంకి

- నేతన్నలకు ధీమాగా బీమా
- నమోదుకు నేటితో ముగియనున్న గడువు
- పథకంలో రూ.5 లక్షల ఆర్థిక సాయం
- తాజాగా 665 మంది నమోదు
- జిల్లాలో 4806 మంది నేతన్నల చేరిక

(ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల)

నేతన్నల కుటుంబాలకు అండగా నిలిచేందుకు గత ప్రభుత్వం నేతన్న బీమా పథకం ప్రవేశపెట్టినా నిబంధనలు ఆందోళనకు గురిచేస్తున్నాయి. ప్రధానంగా వయస్సు బీమాకు అడ్డంకిగా మారింది. 2022 నుంచి మొదలైన బీమా పథకం 18 నుంచి 59 ఏళ్ల వారికే వర్తించే విధంగా నిబంధన పెట్టారు. దీంతో సుమారు 4వేల మందికిపైగా చేనేత, పవర్‌లూం కార్మికులు బీమా అర్హతను పొందలేని పరిస్థితి. జిల్లా కేంద్రంలో వస్త్ర పరిశ్రమే ఆధారంగా జీవిస్తున్న పవర్‌లూం నేత కుటుంబాలకు తాజా ప్రభుత్వంలో ఆర్డర్లు తగ్గిపోవడం, పెద్దఎత్తున ఉండే బతుకమ్మ చీరల ఆర్డర్లు లేకపోవడంతో సిరిసిల్ల వస్త్రోత్పత్తి స్తంభించి పోయింది. మరమగ్గాలు సగానికి పైగా నిలిచిపోయాయి. ఈ పరిస్థితుల్లో మళ్లీ కార్మికుల ఆత్మహత్యలు మొదలయ్యాయి. నేత కుటుంబాలకు దీమాగా ఉండే బీమా పథకానికి అర్హత 59 ఏళ్లలోపు ఉండడంతో అనేక మంది అనర్హులుగానే మిగిలిపోతున్నారు. సిరిసిల్లలో 35 వేల మరమగ్గాలు ఉన్నాయి. ఇందులో జియో ట్యాగింగ్ చేసిన మరమగ్గాలు 30,352 ఉన్నాయి. వీటిపై ప్రత్యక్షంగా పరోక్షంగా పది వేల మందికిపైగా కార్మికులు ఉపాధి పొందుతున్నారు. వీరికి ప్రభుత్వం బీమా సౌకర్యాన్ని కల్పించింది. 18 సంవత్సరాల నుంచి 59 సంవత్సరాల మధ్య వయస్సుగల మరమగ్గాలు, చేనేత కార్మికులకు సాధారణ, ప్రమాదవశాత్తూ మరణిస్తే కుటుంబాలకు రూ.5 లక్షల బీమా అందించనుంది. బీమా ప్రీమియం రూ.5426 ప్రభుత్వమే చెల్లిస్తుంది.



బీమాలో చేరుతున్న కార్మికులు

ఇందుకోసం ప్రస్తుత బడ్జెట్‌లో రూ.15 కోట్లు పొందుపర్చారు. ఎల్‌ఐసీ ద్వారా అందే బీమా కోసం సిరిసిల్లలో 20 22లో 4530 మంది, 202 3లో 4806 మంది చేరారు. వారిని మినహాయించి మిగతా వారివి రెన్యూవల్ కానున్నాయి. ఆగ స్టు 10వ తేదీ వరకు కొత్తగా కార్మి కులు చేరడానికి గడువు ఉంది. తాజాగా ఇప్పటి వరకు 665 మంది బీమా లో చేరా రు. బీమా పథకం ద్వారా 38 మంది కార్మిక కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున రూ.1.90 కోట్లు నామినీ ఖాతాల్లో జమ చేశారు. బీమాలో చేరడానికి చేనేత జౌళి శాఖ విస్తృతంగా ప్రచారం చేసింది. కమ్యూనిటీ ఫెసిలేటర్‌లు స్వయంగా కార్మికుల వద్దకు వెళ్లి బీమాను నమోదు చేశారు.



మరమగ్గాలకు జియో ట్యాగింగ్ (ఫైల్)


● జియో ట్యాగింగ్

సిరిసిల్ల వస్త్రోత్పత్తి రంగంలో పనిచేసే కార్మికులకు ఉపయోగకరంగా ఉన్నా బీమా పథకం జియో ట్యాగింగ్ చేసిన మర మగ్గాలు, చేనేత మగ్గాలకు సంబంధించిన కార్మికులు, అనుబంధ రంగాల కార్మికులకు వర్తిస్తుంది. సిరిసిల్లలో 30,352 జియో ట్యాగింగ్ మగ్గాలు, 175 చేనేత మగ్గాలు ఉన్నాయి. వీటితోపాటు కండెలు చుట్టే కార్మికులు, వార్ఫిన్, సైజింగ్ కార్మికులకు బీమా వర్తించనుంది. బీమాలో చేరే కార్మికులు పాస్‌పోర్టు సైజు ఫొటోతోపాటు కార్మికుడి ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా, నామినీ ఆధార్ కార్డు, నామినీ బ్యాంక్ ఖాతా జిరాక్స్‌లతోపాటు తాము పనిచేసే మరమగ్గం, చేనేత మగ్గం జియో ట్యాగింగ్ నంబరు, యజమాని సంతకాలతో దరఖాస్తు చేసుకోవాలి. బీమా పొందిన వారికి రూ.5 లక్షల సాయం అందనుంది.

కరీంనగర్‌లో సీఎంఆర్ సందడి

- షాపింగ్ మాల్ ప్రారంభం
- ఆకట్టుకున్న సినీతారలు పాయల్ రాజ్‌పుత్, సంయుక్త మీనన్

కరీంనగర్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): తెలుగు రాష్ట్రాల్లో అతిపెద్ద వస్త్ర వ్యాపార సంస్థ సీఎంఆర్ గ్రూప్ 32వ షాపింగ్ మాల్‌ను ఐఎంఏ జాతీయ మాజీ ఉపాధ్యక్షుడు, భూంరెడ్డి హాస్పిటల్స్ యజమాని డాక్టర్ వి.భూంరెడ్డి చేతుల మీదుగా కరీంనగర్‌లో అట్టహాసంగా ప్రారంభించారు. గురువారం జరిగిన షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి డాక్టర్ వి.భూంరెడ్డి, చల్మెడ మెడికల్ కళాశాల చైర్మన్ చలిమెడ లక్ష్మీనర్సింహారావు, డాక్టర్ వి.రమాదేవి, కరీంనగర్ ఆర్యవైశ్య సేవా కేంద్రం అధ్యక్షుడు, లయన్ చిదుర సురేశ్ హాజరై మొదట కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా సీఎంఆర్ ఫౌండర్ చైర్మన్ మావూరి వెంకటరమణ మాట్లాడుతూ తమ సంస్థను గత 40 సంవత్సరాలుగా తెలుగు రాష్ట్రాల ప్రజలు ఆదరిస్తున్నారని, కరీంనగర్‌లో 32వ షోరూంను ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. సీఎంఆర్‌లో ప్రపంచస్థాయి అనుభూతి కలిగేలా ఉంటుందని అన్నారు. అన్ని రకాల వేడుకలకు అన్ని మోడల్స్‌లో కుటుంబమంతటికీ నచ్చే విధంగా వస్త్రాలు అన్ని వర్గాల ప్రజలకు అతి తక్కువ ధరలకే అందించడం మా ప్రత్యేకత అన్నారు. సొంత మగ్గాలపై నేయించిన వస్త్రాలను మార్కెట్‌లో మరెవ్వరూ ఇవ్వని ధరలకు సీఎంఆర్‌లో అందిస్తున్నామని చెప్పారు. సీఎంఆర్ ఎండి మావూరి మోహన్ బాలాజీ మాట్లాడుతూ సీఎంఆర్ అంటేనే ది వన్ స్టాప్ షాప్ అంటే ఫ్యామిలీ అందరికీ నచ్చే విధంగా అన్ని రకాల వెరైటీలు, డిజైన్లు లభిస్తాయని అన్నారు. అందరికీ అందుబాటు ధరలలో లక్షలలో డిజైన్లలో, వేలల్లో వెరైటీలు తమ వద్ద లభిస్తాయని చెప్పారు. ప్రముఖ సినీతారలు పాయల్ రాజ్‌పుత్, సంయుక్త మీనన్ జ్యోతి ప్రజ్వలన చేసి షాపింగ్ మాల్‌లోని అన్ని సెక్షన్లలో తిరుగుతూ అన్ని రకాల డిజైన్లను పరిశీలిస్తూ సందడి చేశారు. 40 ఏళ్లుగా వస్త్ర వ్యాపార రంగంలో క్వాలిటీకి, డిజైన్లకు ప్రత్యేకతనిస్తూ తెలుగురాష్ట్రాల్లో అగ్రగామిగా సీఆర్ఎస్ నిలుస్తుందని అన్నారు. ఈ సందర్భంగా అభిమానులను ఆటపాటలతో ద్యాన్సులతో ఉర్రూతలూగించారు.



సీఎంఆర్ షాపింగ్ మాల్‌ను ప్రారంభిస్తున్న డాక్టర్ భూంరెడ్డి సతీమణి, డాక్టర్ సూర్యనారాయణ, చల్మెడ లక్ష్మీనర్సింహారావు

నటీమణులను చూసేందుకు వచ్చిన అభిమానులు

ఫాగ్‌ను స్ప్రే చేస్తున్న పాయల్ రాజ్‌పుత్

అభిమానులకు అభివాదం చేస్తున్న సినీనటి సంయుక్త మీనన్

వేములవాడలో వెల్లివిరిసిన ఆధ్యాత్మికత



రాజన్న దర్శనం కోసం బారులుదీరిన భక్తులు



పుట్టలో పాలు పోస్తున్న భక్తులు

వేములవాడ కల్చరల్, ఆగస్టు 9 : శ్రావణ మాసం మొదటి శుక్రవారం వేములవాడ పట్టణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. పట్టణంలోని మహాలక్ష్మి అమ్మవారి ఆలయం, రాజన్న ఆలయంలోని పార్వతి దేవి అమ్మవార్ల ఆలయాల్లో భక్తులు రద్దీ నెలకొంది. అమ్మవారికి మహిళలు ఒడి బియ్యం పోసేందుకు బారులుదీరారు.

ఘనంగా నాగుల పంచమి

వేములవాడ పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో మహిళలు శుక్రవారం నాగుల పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని భీమేశ్వర స్వామి ఆలయంలోని నాగదేవత ప్రతిమల వద్ద పాలు పోసేందుకు భక్తులు బారులుదీరారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈవో వినోద్‌రెడ్డి ఏర్పాట్లు చేశారు. పలు ప్రాంతాల్లోని పుట్టలో పాలు పోసి మహిళలు మొక్కలు చెల్లించుకున్నారు. భీమేశ్వర ఆలయం వద్ద మన చారిట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాలు పంపిణీ చేశారు.

రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ..

వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి రాజన్న ఆలయానికి వచ్చిన భక్తులు పార్వతిపరమేశ్వరులను దర్శించుకున్నారు. స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడెమొక్కు చెల్లించుకున్నారు.

వార్డుల్లో డ్రై డే



సూచనలు చేస్తున్న కమిషనర్

సిరిసిల్ల టౌన్, ఆగస్టు 9: సిరిసిల్ల పట్టణంలో వివిధ వార్డులో శుక్రవారం మున్సిపల్ ఆధ్వర్యంలో డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ మీర్జా ఫసహత్ ఆలీబేగ్ సిబ్బందికి, ప్రజలకు పలు సూచనలు చేశారు. నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. స్థానిక అంబేద్కర్ నగర్‌లో శిథిలావస్థలో ఉన్న ఇంటి గోడను సిబ్బందితో తొలగింజేశారు. టౌన్ ప్లానింగ్ అధికారి సాయికృష్ణ తదితరులు ఉన్నారు.

ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా డాక్టర్ పెంచలయ్య

వేములవాడ టౌన్, ఆగస్టు 9: వేములవాడ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా డాక్టర్ పెంచలయ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఏరియా ఆసుపత్రి ఇన్‌చార్జి సూపరింటెండెంట్‌గా విధులు నిర్వర్తించిన డాక్టర్ సంతోష్‌చారి పెంచలయ్యకు బాధ్యతలు అప్పగించారు. జిల్లా వైద్యాధికారి వసంతరావు, డాక్టర్ అనిల్‌కుమార్ ఉన్నారు.

వైభవంగా నవచండీ హోమం

సిరిసిల్ల రూరల్, ఆగస్టు 9 : సిరిసిల్ల పట్టణంలోని హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో రాజశ్యామల లలితా త్రిపుర సుందరి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం నవచండీ పారాయణ సహిత నవచండీ హోమాన్ని వైభంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు రాచ విద్యాసాగర్ గురుస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. దుర్గా శ్రీనివాస్ దంపతులతోపాటు ఆలయ కమిటీ సభ్యులు గుండ్లపల్లి శ్రీనివాస్, గడ్డం భగవాన్, రమేష్‌పూజారి, చేపూరి నాగరాజు పాల్గొన్నారు.

అడ్డబోర్ తండాలో ఎలుగుబంటి సంచారం

రుద్రంగి, ఆగస్టు 9: రుద్రంగి మండలం అడ్డబోర్ తండాలోని పంట చేలల్లో శుక్రవారం ఉదయం ఎలుగుబంటి సంచరించింది. దీంతో తండా ప్రజలు భయాందోళనకు గురయ్యారు. మానాల శివారులోని అటవీ ప్రాంతం నుంచి అడ్డబోరు తండా వైపు ఎలుగుబంటి రావడంతో గ్రామస్థులు వెంటనే పోలీసులకు, అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న అధికారులు, స్థానికులతో కలిసి ఎలుగుబంటిని అటవీ ప్రాంతంలోకి తరమికొట్టారు. ఎలుగుబంటి అటవీ ప్రాంతంలోకి వెళ్లడంతో ఊపిరి పీల్చుకున్నారు.

దివ్యాంగుల సంక్షేమానికి కృషి

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 9:ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తోందని మండల ప్రత్యేక అధికారి, జిల్లా వ్యవసాయాధికారి భాస్కర్ అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాలులో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ కోసం లబ్ధిదారుల గుర్తింపు శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారి భాస్కర్ మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగులను గుర్తించి వారికి ఉపయోగ పడే పరికరాలను పంపిణీ చేస్తోందన్నారు. గ్రామాల్లోని దివ్యాంగులు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, ఎంపీడీవో సత్తయ్య, అంగన్‌వాడీ సీడీపీవోలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఏవో భాస్కర్

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

సిరిసిల్ల కలెక్టరేట్, ఆగస్టు 9: మధ్యాహ్న భోజన సమస్యలను పరిష్కరించాలని, హరేకృష్ణ ఫౌండేషన్‌కు భోజనం తయారీ ప్రతిపాదనలు విరమించుకోవాలని సీఐటీయూ మధ్యాహ్న భోజన జిల్లా కార్యదర్శి గురజాల శ్రీధర్ డిమాండ్ చేశారు. కలెక్టరేట్‌లోని విద్యా శాఖ కార్యాలయంలో శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ జిల్లాలోని కార్మికులకు బిల్లులు చెల్లించడం లేదన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రతీ నెల రూ.10వేలు అందిస్తా మని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చిన తరువాత మరిచిపోయిందని అన్నారు. ఇప్పటికైనా హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 13న జిల్లా వ్యాప్తంగా ఒక్కరోజ ధర్నా చేపట్టనున్నట్లు చెప్పారు.

వేములవాడ పట్టణ సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కృషి



పార్క్‌ను ప్రారంభిస్తున్న ఆది శ్రీనివాస్

వేములవాడ టౌన్, ఆగస్టు 9: వేములవాడ పట్టణ సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణంలోని రాజన్న ఆలయ సమీపంలోని అంబేద్కర్ చౌరస్తాను ఆధునికీకరణకు రూ.30 లక్షల వీటీడీఏ నిధులతో చేపట్టిన పనులకు, పట్టణంలోని మురుగు నీరు రాజన్న ఆలయ గుడి చెరువులో కలువకుండా రూ. 3 కోట్లతో నూతన డ్రైనేజీని నిర్మించేందుకు పనులకు భూమి పూజ చేశారు. పట్టణంలోని మండల పరిషత్ ఆవరణలో రూ.2 కోట్లతో ఏర్పాటు చేసిన మిని పార్క్‌ను కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవితో కలిసి ప్రారంభించారు. వేములవాడ మండలం కొడుముంజలోని ఎల్లమ్మ ఆలయం కడప ఏర్పాటు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాజన్న ఆలయంతోపాటు పట్టణాభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్నారు. రాజన్న ఆలయ, పట్టణాభివృద్ధిపై ప్రణాళికలు రూపొందుతున్నాయని, సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రానికి వచ్చిన వెంటనే ఆయన దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఆర్డీవో రాజేశ్వర్, తహసీల్దార్ మహేష్, కమిషనర్ అన్వేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, వీటీడీఏ సెక్రెటరీ అన్సారీ, ఎంపీడీవో రాజీవ్ మల్హోత్రా ప్రజాప్రతినిధులు ఉన్నారు.

ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని, స్వచ్ఛదనం, పచ్చదనంతోనే సీజనల్ వ్యాధులు నియంత్రించవచ్చని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ మండలంలోని మారుపాకలో వన మహోత్సవంలో భాగంగా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, డీఎఫ్‌వో బాలమణితో కలిసి శుక్రవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 255 గ్రామాలు, రెండు మున్సిపాలిటీల్లో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాలు, మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు.

ALL TIME CLASSIC MOVIE



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
7.30,11.00,6.00,9.30

దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 7.30am
సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 8.00,6.00,9.15
సంధ్య 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 8.00am
తారకరామ 70 - కాచిగూడ 8.00,11.15,2.30,6.00,9.30

భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి 7.45,11.30,2.45,6.30,9.45	మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 8.00,11.15,2.30,6.00,9.15
మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 7.30,11.15,2.30,6.15,9.30	కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 8.00,11.15,2.30,6.00,9.15
విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 7.30,11.45,2.45,6.45,9.45	శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 8.00,11.30,2.45,6.30,9.30
అర్జున్ 70 - కూకట్‌పల్లి 7.30,11.45,2.45,6.45,9.45	రామకృష్ణ 35ఎంఎం - అబిడ్స్ 6.00,9.15

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.00,9.00,10.00,11.15,1.20,5.15,7.10,10.30	సినీపోలిస్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.20,1.25,4.30,7.20,10.35	మూవీటైమ్ - అమీర్‌పేట 9.00,12.30,4.00,7.30,10.50
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.50,10.00,10.00,10.15,12.05,3.30,4.00,6.55,7.05,10.20,10.30	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.05,12.35,3.55,7.15,10.30	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 9.00,12.30,4.00,7.30,10.50
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 9.35,10.45,12.50,1.55,	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.00,1.20,4.10,7.35,10.30	హైవ్‌మాల్ - సనత్‌నగర్ 11.00,2.30,6.00,9.30
	ఏషియన్ రాధిక - కాప్రా 10.15,4.15,7.20,10.35	మంజీరామాల్ - కూకట్‌పల్లి 9.00,12.25,4.00,7.35,11.10

SUPER HIT నేడే చూడండి



PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.15am	NOX నెక్లెస్ సత్య - కావాడిగూడ 11.00am
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.55am	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.15pm
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 10.40am	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.40pm
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 11.05am	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 11.30am
NOX జి.యస్.ఎమ్ - మదీనాగూడ 11.10am	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.30am
PVR ఎస్2 - వరంగల్ 4.40pm	PVR వేణుమాల్ - నిజామాబాద్ 5.20pm

SRI LAKSHMI PICTURES RELEASE 9885291789

SUPER HIT నేడే చూడండి



శ్రీకృష్ణ 70ఎంఎం - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00	వెంకటేశ్వర 70 - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00	వెంకటసాయి 70 - కేసరి 11.00,2.00,6.00,9.00

PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.00am	NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 1.45pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 11.05am	సినీమార్ట్ - ఆర్.సి.పురం 11.00am
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ 5.10pm	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.30am
NOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 1.40pm	సినిమాస్ - చందానగర్ 1.10pm

ONE MEDIA THRO GANESH BHARI 9296509333

SUPER HIT నేడే చూడండి



తాళ్లూరి 70 - ఇసిఐఎల్ 2.15,6.15,9.15	శ్రీలక్ష్మి 70 - శంషాబాద్ 11.30,2.30,6.00,9.00
శ్రీరమణ గోల్డ్ - అంబర్‌పేట్ 11.15,6.15	లక్ష్మి కమం - అల్వాల్ 11.30,2.30,6.00,9.00
ఆరాధన 70ఎంఎం - తార్నాక 2.00,9.00	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 11.30am

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	జిఎస్ఎమ్ - మదీనగూడ 1.55,10.20	4.20,10.30
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	నెక్లెస్ సత్య - కవాడిగూడ 11.20,7.50	1.20,7.30
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.05,7.40	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 1.45,7.30	1.30,7.50
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 7.45,10.45	మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.55,4.55	4.20,10.30
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 2.15,8.00	- మల్కాజిగిరి 4.35,11.00	రాఘవేంద్ర - మల్కాజిగిరి 1.20,7.30
PVR - 5.00,11.00	మంత్రామాల్ - అత్తాపూర్ 5.10,10.50	- కూకట్‌పల్లి 1.40pm



బస్సు ఢీకొని ద్విచక్ర వాహనదారుడికి తీవ్ర గాయాలు

శంకరపట్నం, ఆగస్టు 9: మండలంలోని కరీంనగర్-వరంగల్ జాతీయ రహదారిపై శుక్రవారం తాడికల్ గ్రామ శివారులో బైక్‌ను బస్సు ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల వివరాల మేరకు తిమ్మాపూర్ మండలం పర్లపల్లికి చెందిన ఏనుగుల శ్రీనివాస్ కేశవపట్నం నుంచి కరీంనగర్ వైపుకు బైక్‌పై వెళ్తున్నాడు. తాడికల్ శివారులో కరీంనగర్ నుంచి వరంగల్ వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఈ ఘటనలో శ్రీనివాస్‌కు తీవ్ర గాయాలయ్యాయి. 108లో కరీంనగర్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

ఆరాధన 70ఎంఎం ఎ/సి - తార్నాక 11.00,6.00

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.45am	NOX జిఎస్ఎమ్ - మదీనగూడ 7.50pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 5.45pm	NOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 2.45pm
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 11.45am	NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 11.30am
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 12.10pm	NOX ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.45pm

PVR ఎస్2 70 - వరంగల్	శ్రీనివాస - కరీంనగర్	వేణుమాల్ - నిజామాబాద్	GHR కాంప్లెక్స్ ఎ/సి - కోదాడ
శ్రీదేవి - హన్మకొండ	గీతా - నిజామాబాద్	తిరుమల - మహబూబ్‌నగర్	సినిమాస్ - ఆర్మూర్

SHIVA SAI FILMS THRO NTR CINEMAS 9030161717



దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ (రేపటి నుండి)
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

మహాలక్ష్మి 70 - కొత్తపేట 11.15,2.30	తాళ్లూరి 70 - ఇసిఐఎల్ 11.15am
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 12.15pm	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 7.20pm
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 5.15pm	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.55am
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 5.15pm	సినిమాస్ - బాలానగర్ 9.50pm
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 4.55pm	సినిమాస్ - చందానగర్ 7.00pm
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ 2.45pm	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.30pm
NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 4.45pm	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 2.15pm
మంత్రామాల్ - అత్తాపూర్ 12.00pm	మూవీమ్యాక్స్ - మౌలాలి 7.00pm
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 2.30pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.30pm


PVR ఎస్2 70 - వరంగల్	GHR కాంప్లెక్స్ ఎ/సి - కోదాడ	వసుంధర 70 - భువనగిరి	కిన్నెర 70 - పాలియా
శ్రీదేవి - హన్మకొండ	సినిమాస్ - ఆర్మూర్	దేవి 70 ఎంఎం - జగిత్యాల	పటరాజ్ - నిజామాబాద్
శ్రీనివాస - కరీంనగర్	వెంకటరామ - వరంగల్	వెంకటేశ్వర 70 - పెట్లం	పటరాజ్ 70 - హుజూరాబాద్
గీతా - నిజామాబాద్	శ్రీనివాస - మహబూబ్‌నగర్	వెంకటేశ్వర 70 -	పద్మావతి సినీప్లెక్స్ - దామరచర్ల
వేణుమాల్ - నిజామాబాద్	తిరుమల 70 - కరీంనగర్	వెంకటేశ్వర 70 - పరకాల	లక్ష్మి సినీప్లెక్స్ -
తిరుమల - మహబూబ్‌నగర్	మురళి డీలక్స్ - జమ్మికుంట	సూర్య క.మం. - సెక్కొండ	వెంకటరమణ -
	అలంకార్ 70 - సూర్యాపేట	సాయి డీలక్స్ - నర్సాపూర్	అమర్ 70 - గంగావతి

RUSHIKESHWAR FILM DISTRIBUTORS 9849076540

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో...

ఈనెల 15న బ్రహ్మాండమైన విడుదల

Paid Premier Shows on 14/8/2024 at 7.05pm (Booking Open Shortly)



సంధ్య 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

రాజధాని 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ | జగదాంబ 70ఎంఎం ఎ/సి - ఘట్‌కేసర్

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	PVR ప్రిస్టేజ్ మాల్ - గచ్చిబౌలి	NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	సినిమాస్ - చందానగర్	టివోలి - సికింద్రాబాద్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	PVR అట్రియమ్ - గచ్చిబౌలి	NOX ఎం.పి మాల్ - కాచిగూడ	సినీ ప్లానెట్ - కొంపల్లి	సినీటౌన్ - మియాపూర్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	PVR ఎస్2 సోమ - మల్లాపూర్	NOX జిఎస్ఎమ్ - మదీనగూడ	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	రాఘవేంద్ర - మల్కాజిగిరి	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	మంజీరామాల్ - కూకట్‌పల్లి	NOX నెక్లెస్ సత్య - కవాడిగూడ	ఏషియన్ రాధిక - కాప్రా	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి	శ్రీ షణ్ముఖ - చింతల్
PVR గలేరియా - పంజాగుట్ట	పి.పి.పి.ఎల్ - మల్కాజిగిరి	NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట	మూవీమ్యాక్స్ - మౌలాలి
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	మంత్రామాల్ - అత్తాపూర్	ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నార్సింగి	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి	జె.పి.సినిమాస్ - చందానగర్
PVR పివిఆర్ - ఎర్రమంజిల్	సుధా - శాలిబండ	ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	హైవ్‌మాల్ - సనత్‌నగర్	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
PVR పివిఆర్ - ముసారాంబాగ్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	సినిమాస్ - బాలానగర్		

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

విజయవంతమైన 3వ వారం



శాంతి 70ఎంఎం - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00

మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	సంపూర్ణ 70 - వనస్థలిపురం 11.00,6.00	గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30
అర్జున్ 70 ఎంఎం - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30	రంగ 70 ఎ/సి - జీడిమెట్ల 2.00,9.00	ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 2.45,5.55	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 12.00,10.55
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 1.50,7.40	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 1.40,10.50
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 7.20pm	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.35,10.20
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 2.35pm	సినీ ప్లానెట్ - కొంపల్లి 4.05,10.40
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 10.05,4.40,11.00	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 5.15,10.35
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 11.10,7.50	ఏషియన్ రాధిక - కాప్రా 1.25,10.45
PVR గలేరియా - పంజాగుట్ట 11.00pm	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 7.15pm
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 1.40pm	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నార్సింగి 1.15,7.45
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 3.20pm	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 4.45pm
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 11.00pm	సినిమాస్ - బాలానగర్ 4.00pm
PVR ప్రిస్టేజ్‌మాల్ - గచ్చిబౌలి 10.05,7.50	సినిమాస్ - చందానగర్ 9.40pm
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 4.25pm	లక్ష్మీనరసింహ - మియాపూర్ 4.45pm

GLOBAL CINEMAS RELEASE

UNANIMOUS EPIC BLOCKBUSTER
విజయవంతమైన 7వ వారం

తగ్గించబడిన ధరలతో కల్కి చిత్రాన్ని చూసి ఆనందించండి
సింగిల్ స్క్రీన్: 90/-,70/-, 50/-, టికెట్ రేట్స్ మల్టీప్లెక్స్: 110/-, 150/-.
ఎ.ఎం.బి. 150/-, ఏషియన్ సత్యం - 150/-.



సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

భ్రమరాంబ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.45,6.30,10.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 12.40,5.20,10.30	ఎం.పి మాల్ - కాచిగూడ 10.00pm
	జిఎస్ఎమ్ - మదీనగూడ 9.50pm
ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి 10.15,1.10,7.30,10.25	నెక్లెస్ సత్య - కవాడిగూడ 7.05pm
	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 7.05pm
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 1.35,7.20	PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.15pm
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 12.45,7.15	PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 7.20pm
సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.15,4.15,7.15	సినిమాస్ - బాలానగర్ 4.00pm
సినీ ప్లానెట్ - కొంపల్లి 1.20,7.10	సినిమాస్ - చందానగర్ 4.20pm
సినీస్క్వేర్ - ఉప్పల్ 1.50,7.10	సినీటౌన్ - మియాపూర్ 1.00pm

GLOBAL CINEMAS RELEASE

వరంగల్	**కరీంనగర్**	**నల్గొండ**	**మెదక్**
ఖమ్మం	**నిజామాబాద్**	**ఆదిలాబాద్**	**రంగారెడ్డి**
మహబూబ్‌నగర్			**రాయచూర్**

GLOBAL CINEMAS RELEASE

SUPER HIT నేడే చూడండి



సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00am
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ | అంజలి 70 - సికింద్రాబాద్ | వెంకటరమణపద్మావతి - కాచిగూడ | రామకృష్ణ 70 ఎ/సి - అబిడ్స్ | స్వప్న 35 ఎ/సి - కాటెదాన్

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	PVR ప్రిస్టేజ్ మాల్ - గచ్చిబౌలి	NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	సినిమాస్ - చందానగర్	టివోలి - సికింద్రాబాద్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	PVR అట్రియమ్ - గచ్చిబౌలి	NOX ఎం.పి మాల్ - కాచిగూడ	సినీ ప్లానెట్ - కొంపల్లి	సినీటౌన్ - మియాపూర్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	PVR ఎస్2 సోమ - మల్లాపూర్	NOX జిఎస్ఎమ్ - మదీనగూడ	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	రాఘవేంద్ర - మల్కాజిగిరి	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	మంజీరామాల్ - కూకట్‌పల్లి	NOX నెక్లెస్ సత్య - కవాడిగూడ	ఏషియన్ రాధిక - కాప్రా	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి	శ్రీ షణ్ముఖ - చింతల్
PVR గలేరియా - పంజాగుట్ట	పి.పి.పి.ఎల్ - మల్కాజిగిరి	NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట	మూవీమ్యాక్స్ - మౌలాలి
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	మంత్రామాల్ - అత్తాపూర్	ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నార్సింగి	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి	జె.పి.సినిమాస్ - చందానగర్
PVR పివిఆర్ - ఎర్రమంజిల్	సుధా - శాలిబండ	ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	హైవ్‌మాల్ - సనత్‌నగర్	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
PVR పివిఆర్ - ముసారాంబాగ్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	సినిమాస్ - బాలానగర్		

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

SUPER HIT నేడే చూడండి



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్	వెంకటరమణపద్మావతి - కాచిగూడ	పిన్నెసినప్లెక్స్ - ఖైరతాబాద్	స్వప్న 35 ఎ/సి - కాటెదాన్	సంతోష్ 70ఎంఎం - ఇబ్రహీంపట్నం
జగదాంబ - ఘట్‌కేసర్	రామకృష్ణ 70 ఎ/సి - అబిడ్స్	ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్	సంపూర్ణ 70 - వనస్థలిపురం	నర్తకి 70 ఎ/సి - అల్వాల్
ప్రశాంత్ 70 - సికింద్రాబాద్	తాళ్లూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్	శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్	భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	PVR ప్రిస్టేజ్ మాల్ - గచ్చిబౌలి	NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	సినిమాస్ - చందానగర్	టివోలి - సికింద్రాబాద్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	PVR అట్రియమ్ - గచ్చిబౌలి	NOX ఎం.పి మాల్ - కాచిగూడ	సినీ ప్లానెట్ - కొంపల్లి	సినీటౌన్ - మియాపూర్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	PVR ఎస్2 సోమ - మల్లాపూర్	NOX జిఎస్ఎమ్ - మదీనగూడ	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	రాఘవేంద్ర - మల్కాజిగిరి	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	మంజీరామాల్ - కూకట్‌పల్లి	NOX నెక్లెస్ సత్య - కవాడిగూడ	ఏషియన్ రాధిక - కాప్రా	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి	శ్రీ షణ్ముఖ - చింతల్
PVR గలేరియా - పంజాగుట్ట	పి.పి.పి.ఎల్ - మల్కాజిగిరి	NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట	మూవీమ్యాక్స్ - మౌలాలి
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	మంత్రామాల్ - అత్తాపూర్	ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నార్సింగి	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి	జె.పి.సినిమాస్ - చందానగర్
PVR పివిఆర్ - ఎర్రమంజిల్	సుధా - శాలిబండ	ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	హైవ్‌మాల్ - సనత్‌నగర్	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
PVR పివిఆర్ - ముసారాంబాగ్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	సినిమాస్ - బాలానగర్		

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

అకడమిక్ డీఎంఈ రాజీనామా!

- ఆ పోస్టు తనకొద్దంటూ సర్కారుకు శివరాంప్రసాద్ లేఖ
- కొత్త వైద్య కళాశాలలకు అనుమతులు తేవాల్సిందేనని ఉన్నతాధికారుల ఒత్తిడి!
- అది భరించలేకనే తప్పుకొన్న శివరాం?

హైదరాబాద్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): వైద్యవిద్య అకడమిక్ సంచాలకుడు డాక్టర్ శివరాంప్రసాద్ తన పదవికి రాజీనామా చేశారు. తనను ఆ పోస్టు నుంచి తప్పించాలని కోరుతూ ప్రభుత్వానికి లేఖ రాశారు. తాను అకడమిక్ డీఎంఈగా విధులు నిర్వహించలేని పరిస్థితుల్లో ఉన్నానని లేఖలో పేర్కొన్నట్లు తెలుస్తోంది. వైద్యవిద్య సంచాలకుల పరిధిలో జరిగిన సాధారణ బదిలీల కంటే ముందే ఆయన సర్కారుకు రాజీనామా లేఖను పంపినట్లు తెలుస్తోంది. అయితే ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గత కొద్ది రోజులుగా ఆయన డీఎంఈ కార్యాలయానికి కూడా రావడం లేదు. వైద్యవిద్య అకడమిక్ సంచాలకుడిగా తీవ్రమైన పనిభారం, ఉన్నతాధికారుల ఒత్తిడి తట్టుకోలేకనే ఆ పోస్టు నుంచి తప్పుకొన్నారని శివరాంప్రసాద్ సన్నిహితులు చెబుతున్నారు. ప్రస్తుతం కొత్తగా 8 వైద్య కళాశాలల్లో ఈ ఏడాది నుంచి ప్రవేశాలను చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. కానీ, అధ్యాపకులు, సౌకర్యాల లేమి కారణంగా 8 కాలేజీలకు జాతీయ వైద్య మండలి అనుమతి ఇవ్వలేదు. దీనిపై డీఎంఈ కార్యాలయం అప్పీలుకు వెళ్లగా.. నాలుగింటికి అనుమతులు వచ్చాయి. మరో నాలుగు పెండింగ్‌లో ఉన్నాయి. ఎలాగైనా సరే వాటికి అనుమతులు తీసుకురావాల్సిందేనని ఉన్నతాధికారులు డీఎంఈ కార్యాలయంపై ఒత్తిడి తీసుకొచ్చారు. అది భరించలేకనే ఆయన అకడమిక్ డీఎంఈ పదవి నుంచి వైదొలగినట్లు తెలుస్తోంది.

ప్రాణం తీసిన ఇన్‌స్టా స్నేహం

- ప్రేమ పేరిట యువకుడి వేధింపులు.. బీఫార్మసీ విద్యార్థిని ఆత్మహత్య


తేజస్విని (ఫైల్)

గుమ్మడిదల, ఆగస్టు 9: ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమైన వ్యక్తితో చేసిన స్నేహం ఓ యువతి ప్రాణాలు తీసింది. ప్రేమ పేరుతో ఆ యువకుడి వేధింపులు భరించలేక ఓ బీఫార్మసీ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. తమ ఇంటి భవనంపై నుంచి దూకి బలవన్మరణానికి పాల్పడింది. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం దోమడుగు గ్రామంలో గురువారం రాత్రి ఈ ఘటన జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. దోమడుగు గ్రామానికి చెందిన రాజు, సోనీ దంపతులకు ఓ కుమారుడు, కుమార్తె తేజస్విని(20) ఉన్నారు. బీఫార్మసీ సెకండియర్ చదువుతున్న తేజస్వినికి అదే గ్రామానికి చెందిన శ్రీహరి కొద్ది రోజుల క్రితం ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమయ్యాడు. కొద్ది రోజుల తర్వాత తనను ప్రేమించాలని, పెళ్లి చేసుకోవాలని శ్రీహరి వేధించడం మొదలుపెట్టాడు. ఇదే విషయమై తేజస్విని కుటుంబసభ్యులను కూడా బెదిరించాడు. దీంతో తేజస్విని ఇంట్లో నాలుగు రోజుల క్రితం కూడా గొడవ జరిగింది. ఈ క్రమంలో శ్రీహరి వేధింపులు తాళలేకపోయిన తేజస్విని గురువారం రాత్రి తమ ఇంటి భవనం మూడో అంతస్తు నుంచి దూకేసింది. రక్తపుమడుగులో పడి ఉన్న తేజస్వినిని కుటుంబసభ్యులు హుటాహుటిన సూరారంలోని మల్లారెడ్డి ఆస్పత్రికి తరలించగా అక్కడ మరణించింది.

పీర్జాదిగూడ కార్పొరేషన్ హస్తగతం

పీర్జాదిగూడ, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ఖాతాలోకి మరో మునిసిపల్ కార్పొరేషన్ చేరింది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పీర్జాదిగూడ మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్‌రెడ్డిపై కాంగ్రెస్ కార్పొరేటర్లు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. కీసర ఆర్డీవో వెంకట ఉపేందర్‌రెడ్డి సమక్షంలో శుక్రవారం నగర పాలక మండలి సమావేశం జరిగింది. మొత్తం 26 మంది కార్పొరేటర్లు ఉండగా.. అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా 21 మంది ఓటు వేశారు. దీంతో మేయర్‌పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గినట్లుగా ఆర్డీవో ఉపేందర్‌రెడ్డి ప్రకటించారు. త్వరలోనే మేయర్ ఎన్నికకు తేది ఖరారు అయ్యే అవకాశం ఉంది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, మేడ్చల్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. పీర్జాదిగూడ మునిసిపల్ కార్పొరేషన్‌లో ఇప్పటి వరకు కొనసాగిన అరాచక పాలనకు తెరపడిందని అన్నారు. కాంగ్రెస్‌కు చెందిన 12వ డివిజన్ కార్పొరేటర్ అమర్‌సింగ్‌ను తమ మేయర్ అభ్యర్థిగా ప్రకటించారు.

పెద్దాపూర్ గురుకులంలో విద్యార్థి మృతి

- అర్ధరాత్రి ఇద్దరు విద్యార్థులకు అస్వస్థత
- తెల్లవారుజామున ఆస్పత్రికి తరలింపు
- ఒకరి మృతి.. మరొకరి పరిస్థితి విషమం
- టీచర్ల నిర్లక్ష్యమేనని బంధువుల ఆరోపణ

మెట్‌పల్లి రూరల్, ఆగస్టు, 9: అర్ధరాత్రి అస్వస్థతకు గురైన ఇద్దరు గురుకుల విద్యార్థులను తెల్లవారుజామున ఆస్పత్రికి తరలించగా.. పరిస్థితి విషమించి ఒకరు మృతి చెందగా.. మరొకరు ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నారు. జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలంలోని పెద్దాపూర్ క్యాంపులోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో ఈ ఘటన చోటు చేసుకుంది. సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని బొప్పాపూర్ గ్రామానికి చెందిన ఎలమాడల అనిరుధ్ (11), జగిత్యాల జిల్లా మెట్‌పల్లికి చెందిన మొండి మోక్షిత్ గురుకులంలో ఆరోతరగతి చదువుతున్నారు. వీరిద్దరూ గురువారం రాత్రి తోటి విద్యార్థులతో కలిసి నిద్రపోయారు. అయితే అర్ధరాత్రి సమయంలో అస్వస్థతకు గురయ్యారు. శుక్రవారం ఉదయం 5.30 గంటల సమయంలో పీఈటీ వెళ్లగా.. కడుపు నొప్పిగా ఉందని అనిరుధ్, మోక్షిత్‌లు తెలిపారు. దీంతో వెంటనే కేర్‌టేకర్‌లు, అనిరుధ్ తల్లికి ఫోన్‌లో సమాచారం ఇచ్చి వారిని కోరుట్ల ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు చికిత్స అనంతరం విషమంగా ఉందని తెలపడంతో వెంటనే జిల్లా కేంద్రంలోని ఆస్పత్రికి తీసుకెళ్లారు. అప్పటికే విషయం తెలిసి వైద్యుడు కూడా అయిన కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్.. విద్యార్థులు పాము కాటుకు గురై ఉండవచ్చని అందుకు తగిన వైద్యం చేయాలని ఆర్మూర్‌లో వైద్యులకు సూచించారు. అక్కడ వైద్యం అందించి నిజామాబాద్ ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే అనిరుధ్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మోక్షిత్ పరిస్థితి కూడా విషమంగా ఉండడంతో చికిత్స అందిస్తున్నారు. ఇటు పాఠశాలలో ప్రార్థనా సమయంలోనే ఆరో తరగతి చదువుతున్న హేమంత్ అనే మరో విద్యార్థి కూడా కళ్లు తిరుగుతున్నాయని కింద పడిపోయాడు. గమనించిన ఉపాధ్యాయులు మెట్‌పల్లి ఆస్పత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. కాగా, 2 వారాల క్రితం ముగ్గురు విద్యార్థులు ఇదే విధంగా అస్వస్థతకు గురయ్యారు. వీరిలో చికిత్స అనంతరం ఇద్దరు కోలుకోగా.. 8వ తరగతి చదివే ఆర్.గణాదిత్య (13) మృతి చెందాడు. అయితే వీరు పాము కాటుకు గురైనట్లు సమాచారం.


అనిరుధ్ (ఫైల్)

ఎమ్మెల్యే సంజయ్ ఆగ్రహం..

విద్యార్థి అనిరుధ్ మృతి విషయం తెలిసి కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ గురుకులానికి చేరుకున్నారు. విద్యార్థి మృతికి కారణాలేంటని అక్కడి ఉపాధ్యాయులు ప్రశ్నించారు. అయితే తమకేం తెలియదని వారు సమాధానం చెప్పడంతో ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు, విద్యార్థుల వరుస మరణాలకు ఉపాధ్యాయుల నిర్లక్ష్యమే కారణమని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. పాఠశాలలో వసతులు సరిగా లేవని.. తమ పిల్లల భద్రత మాటేంటని అధికారులను ప్రశ్నిస్తున్నారు.

పూడికతీతతో పూర్వస్థితి

ప్రాజెక్టులకు నష్టం వాటిల్లకుండా పూడిక తీయాలి

- వచ్చే ఇసుకతో ప్రభుత్వానికి ఆదాయం
- మట్టిని రైతులకు ఉచితంగా ఇవ్వాలి
- 14లోగా ప్రతిపాదనలు అందించాలి
- మంత్రివర్గ ఉపసంఘం ఆదేశం


ప్రాజెక్టుల్లో పూడికతీతపై సచివాలయంలో సమావేశమైన మంత్రివర్గ ఉపసంఘం

హైదరాబాద్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): ప్రాజెక్టులకు నష్టం వాటిల్లకుండా పూడికతీత పనులు చేపట్టాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి నేతృత్వంలోని మంత్రివర్గ ఉపసంఘం అధికారులను ఆదేశించింది. ప్రాజెక్టుల రక్షణలో ఎట్టిపరిస్థితుల్లోనూ రాజీ ఉండరాదని స్పష్టం చేసింది. ప్రాజెక్టులకు ఏటా వచ్చే భారీ వరదతోపాటు పూడిక కూడా వచ్చి చేరుతోందని తెలిపింది. దీంతో ప్రాజెక్టుల సామర్థ్యం తగ్గుతున్నందున.. పూడికతీతతో పూర్వస్థితిని పునరుద్ధరించాలని సూచించింది. శుక్రవారం సచివాలయంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన ఉపసంఘం సమావేశం జరిగింది. పూడికతీతకు ఏయే చర్యలు తీసుకోవచ్చనే దానిపై నీటిపారుదల, మైనింగ్ శాఖలు సమగ్ర నివేదిక రూపొందించి, 14లోగా అందించాలని మంత్రివర్గం ఆదేశించింది. పూడిక వల్ల డ్యామ్ సేఫ్టీ సమస్యలు తలెత్తడంతో పాటు ఆయకట్టు తగ్గిపోతోందని, తాగునీటి అవసరాలపైనా దీని ప్రభావం పడుతుందని మంత్రులు పేర్కొన్నారు. ప్రాజెక్టుల్లో పూడికతీతకు పర్యావరణ అనుమతి అవసరంలేదని కేంద్రం చెప్పినందున..దానికనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు. పూడికలో ఇసుక ఉంటే నిర్మాణ అవసరాలకు వినియోగించుకోవాలని, సారవంతమైన మట్టి ఉంటే రైతాంగానికి ఉచితంగా అందించాలని సూచించారు. పూడికను రైతులే స్వయంగా తీసుకెళ్లేలా విధివిధానాలు రూపొందించాలని ఆదేశించారు.

35 టీఎంసీల నిల్వను కోల్పోయాయి!

మహారాష్ట్ర, రాజస్థాన్‌లో వాణిజ్య అవసరాలకు ప్రయోగాత్మకంగా కొన్ని ప్రాజెక్టుల్లోని పూడికను వినియోగించుకుంటున్నారని అధికారులు మంత్రివర్గ ఉపసంఘానికి తెలిపారు. యంత్రాల సహాయంతో డ్రెడ్జింగ్ చేస్తూ పూడిక తీస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో జాతీయ హైడ్రాలజీ ప్రాజెక్టు (ఎన్‌హెచ్‌పీ) కింద 14 ప్రాజెక్టుల్లో పూడికపై అధ్యయనం చేయించగా.. 220 టీఎంసీల సామర్థ్యం కలిగిన రిజర్వాయర్లు 35 టీఎంసీల నిల్వను కోల్పోయినట్లు తేలిందని నివేదించారు. ఏటా పూడిక తీతకు టెండర్లు పిలిచి ప్రైవేటు కాంట్రాక్టర్లకు అప్పగిస్తే.. ఇసుక తరలింపుతో ట్యాక్స్, సెస్, జీఎస్టీ, ఇతర రాయల్టీలతో ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని అన్నారు. పూడిక వల్ల జలాశయాలు ఏటా 0-5 శాతం నిల్వలను కోల్పోతున్నాయని చెప్పారు. రాష్ట్రంలో 25 ఏళ్లకు పైగా నిండిన జలాశయాలున్నాయని, ప్రయోగాత్మకంగా కొన్నింట్లో పూడికతీత చేపట్టి.. ఆ తరువాత మొత్తం 159 జలాశయాల్లో అమలు చేస్తే ప్రయోజనం ఉంటుందని వివరించారు. సమావేశంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్‌దాస్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ప్రాజెక్టులను మింగుతున్న పూడిక

ఏటా వరదల సమయంలో జలాశయాల్లోకి నీటితోపాటు పూడిక వచ్చిచేరుతుండడంతో ప్రాజెక్టుల సామర్థ్యం ఏయేటికాయేడు తగ్గిపోతోంది. ఈ పూడిక.. ప్రాజెక్టుల ఆయుష్షును కూడా తగ్గిస్తోంది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని నిజాంసాగర్‌ను 1923లో అప్పటి నిజాం ప్రభుత్వం నిర్మించగా... ఈ ప్రాజెక్టు 1967 నాటికీ 52.10 శాతం సామర్థ్యం కోల్పోయింది. అప్పట్లో నిజాంసాగర్‌కు ఎగువన ప్రాజెక్టులే లేకపోవడంతో వచ్చే వరద పూడికతో సహా జలాశయంలో చేరడంతో ప్రాజెక్టు సామర్థ్యం సగానికి పైగా తగ్గింది. ఇక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 2016లో నిర్మించిన ర్యాలివాగు సామర్థ్యం 43.30 శాతం మేర తగ్గింది. శ్రీశైలం ప్రాజెక్టు 1976లో అందుబాటులోకి రాగా... 45 ఏళ్లలో పూడిక కారణంగా 29.96 శాతం మేర నీటినిల్వ సామర్థ్యం కోల్పోయింది. ఇక నాగార్జునసాగర్ 23.52 శాతం నిల్వ సామర్థ్యం తగ్గింది. మొత్తంగా రాష్ట్రంలో 929 టీఎంసీల సామర్థ్యం కలిగిన 159 భారీ రిజర్వాయర్లు ఉండగా.. 220 టీఎంసీల సామర్థ్యం కలిగిన 14 ప్రాజెక్టుల్లో పూడికపై అధ్యయనం చేయించారు. ఇందులో ఈ ప్రాజెక్టుల సామర్థ్యం 35 టీఎంసీల మేర కోల్పోయిందని గుర్తించారు. ప్రాజెక్టుల్లో పూడిక చేరకుండా చెక్‌డ్యామ్‌ల నిర్మాణం, నదీ తీర ప్రాంతాలు కోతకు గురికాకుండా మొక్కల పెంపకం వంటి చర్యలు తీసుకోవాలని అంతర్జాతీయ నిపుణులు సూచిస్తున్నా.. ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడంతో వాటిని పూడిక మింగుతోంది. ప్రధానమంత్రి కృషి సించాయ్ యోజన(పీఎంకేఎస్‌వై) మార్గదర్శకాల ప్రకారం ఒక టీఎంసీ సామర్థ్యం కలిగిన రిజర్వాయర్ నిర్మించాలంటే భూసేకరణ, నిర్మాణ ఖర్చులు కలిపి రూ.162 కోట్లు అవుతాయని లెక్క ఉంది. ఈ లెక్కన రాష్ట్రంలో ఎన్‌హెచ్‌పీ కింద అధ్యయనం చేసిన జలాశయాలు రూ.5670 కోట్ల మేర నష్టపోయాయి.

నిర్మల్ వాసి ఆడు జీవితం

- సౌదీలో ఒంటెల కాపరిగా నామ్‌దేవ్
- రక్షించాలంటూ సెల్ఫీ వీడియో
- టీజీఎండీసీ చైర్మన్ అనిల్ ట్వీట్‌తో భారత ఎంబసీ స్పందన
- నామ్‌దేవ్ ఆచూకీ గుర్తించిన అధికారులు

(ఆంధ్రజ్యోతి గల్ఫ్ ప్రతినిధి)

దళారుల మాటలు నమ్మి భారత్ నుంచి సౌదీ అరేబియా వెళ్లి ఎడారిలో ఒంటెల కాపరిగా పని చేసే ఓ వ్యక్తి దుర్భర జీవితం ఇతివృత్తంగా ఇటీవల ఆడు జీవితం అనే సినిమా వచ్చింది. తెలంగాణలోని నిర్మల్ జిల్లాకు చెందిన రాథోడ్ నామ్‌దేవ్(51) అనే వ్యక్తి ఆ సినిమాలో మాదిరిగా సౌదీ ఎడారిలో దుర్భర జీవితం గడుపుతున్నాడు. ఈ కష్టాల నుంచి రక్షించండి అని వేడుకుంటూ నామ్‌దేవ్ ఇటీవల సోషల్ మీడియాలో సెల్ఫీ వీడియో పెట్టడంతో ఈ విషయం బయటికొచ్చింది. నామ్‌దేవ్ పెట్టిన వీడియోకు స్పందన రావడంతో అతను స్వదేశానికి వచ్చే అవకాశం కనిపిస్తోంది. నిర్మల్ జిల్లా ముథోల్ మండలం రువ్వి గ్రామానికి చెందిన రాథోడ్ నామ్‌దేవ్ పెట్టిన వీడియోకు తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ(టీజీఎండీసీ) చైర్మన్ ఈరవత్రి అనిల్ స్పందించారు. నామ్‌దేవ్‌ను సురక్షితంగా స్వదేశానికి చేర్చాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రి, కువైత్‌లోని భారత ఎంబసీ అధికారులను ఎక్స్(ట్విటర్) ద్వారా కోరారు. దీంతో కువైత్‌లోని భారత ఎంబసీ అధికారులు నామ్‌దేవ్‌ను సంప్రదించారు. కువైత్ సరిహద్దులోని సౌదీ అరేబియా ఎడారిలో నామ్‌దేవ్ ఉన్నట్టు గుర్తించారు. చాలా కాలంగా గల్ఫ్‌లో ఉంటున్న నామ్‌దేవ్‌ను అతని యజమాని పది నెలల క్రితం సౌదీలోని ఒంటెల క్షేత్రానికి తరలించినట్టు తెలిసింది. కాగా, సౌదీ, కువైత్‌లోని ప్రవాసీయులు నామ్‌దేవ్‌ను సంప్రదించేందుకు యత్నించగా అతని ఫోన్ స్విచ్ఛాఫ్‌లో ఉంది. నామ్ దేవ్‌ను ఏ విధంగా స్వదేశానికి పంపిస్తారో తెలియాల్సి ఉంది.

ఉపాధి నైపుణ్య శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

గణేశ్‌నగర్, పెద్దపల్లిటౌన్, ఆగస్టు 9: ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బీసీ నిరుద్యోగ యువతకు ఉపాధి నైపుణ్య శిక్షణకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ రవికుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు వెబ్ సైట్ rcle.cgg.gov.in లో ఈ నెల 24 వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. హైదరాబాద్‌లోని కుషాయిగూడలో ఎలీ హోప్ టెక్నికల్ స్కిల్స్ అకాడమీ ఆధ్వర్యంలో 100 మంది అభ్యర్థులకు 90 రోజుల పాటు నాన్ రెసిడెన్షియల్ శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. శిక్షణ కాలం పూర్తయిన తర్వాత అకాడమీ వారే ఉద్యోగాలు కల్పిస్తారని తెలిపారు.శిక్షణ కాలంలో ఒక్కో అభ్యర్థికి నెలకు రూ. 4వేల చొప్పున భృతిని సంస్థ అందిస్తుందన్నారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన 18 నుంచి 25 ఏళ్ల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పదోతరగతి మార్కుల ఆధారంగా ఎంపిక ఉంటుందన్నారు. కుటుంబ వార్షికాదాయం 5 లక్షల రూపాయలలోపు ఉండాలన్నారు. మరిన్ని వివరాలకు 0878-2268686 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

పాలిసెట్ స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తుల స్వీకరణ

కరీంనగర్ టౌన్, ఆగస్టు 9: జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రభుత్వ జీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో మిగిలిన ఖాళీలను పాలిసెట్-24 స్పాట్ అడ్మిషన్ల ద్వారా భర్తీ చేసేందుకు అర్హులైన, ఔత్సాహిక విద్యార్థుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 11వ తేదీ వరకు దరఖాస్తులను కళాశాల ప్రధానాచార్యులకు సమర్పించాలని, దరఖాస్తుతోపాటు ఎస్సెస్సీ మెమో, పాలిసెట్-24 ర్యాంకు కార్డు, కుల, నివాస, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఒరిజినల్ టీసీ జత చేయాలని సూచించారు. స్పాట్ అడ్మిషన్‌లో సీటు పొందిన వారు పోస్టుమెట్రిక్ స్కాలర్‌షిప్‌నకు అనర్హులని తెలిపారు.

హైకోర్టు ప్రభుత్వ సహాయ న్యాయవాదిగా ఖని వాసి


కొమిమెర సాయి ఆకర్ష్

కోల్‌సిటీ, ఆగస్టు 9: హైకోర్టు ప్రభుత్వ సహాయ న్యాయవాదిగా గోదావరిఖని సీతానగర్‌కు చెందిన కొమిమెర సాయి ఆకర్ష్‌ను నియమిస్తూ న్యాయశాఖ కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. గోదావరిఖనికి చెందిన సాయిఆకర్ష్ ఎల్ఎల్‌బీ, ఎల్‌ఎల్ఎం ఉస్మానియా యూనివర్సిటీలో పూర్తి చేశారు. ఎనిమిది సంవత్సరాలుగా హైకోర్టులో న్యాయవాదిగా పని చేస్తున్నారు. క్రమ శిక్షణ, అంకిత భావాన్ని గుర్తించిన న్యాయ శాఖ హైకోర్టు ప్రభుత్వ సహాయ న్యాయవాదిగా నియమించింది. తన నియామకానికి కృషి చేసిన అడిషనల్ అడ్వకేట్ జనరల్ రజినికాంత్‌రెడ్డికి, ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. సాయిఆకర్ష్‌ను ఏజీపీగా నియమించడంపై గోదావరిఖని బార్ అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది.

చికిత్స పొందుతూ వృద్ధురాలు మృతి

ఇల్లందకుంట, ఆగస్టు 9: మండలంలోని సిరిసేడు గ్రామానికి చెందిన రేణికుంట్ల రాధమ్మ (70) చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. రాధమ్మ గురువారం ఉదయం ఇంటి ముందు జారీ పడగా తలకు తీవ్ర గాయమైంది. వెంటనే జమ్మికుంటలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ప్రథమ చికిత్స అనంతరం వరంగల్ ఎంజీఎం తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందింది. బాధితురాలి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ రవీందర్‌రెడ్డి తెలిపారు.

ఎల్లంపల్లి నుంచి కొనసాగుతున్న నీటి తరలింపు

పెద్దపల్లి/రామడుగు/బోయినపల్లి/ఇల్లంతకుంట,ఆగస్టు9: శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి మిడ్ మానేరులోకి ఎత్తిపోతలు కొనసాగుతున్నాయి. శుక్రవారం సాయంత్రం వరకు ప్రాజెక్టులోకి ఎగువ ప్రాంతం నుంచి 3,602 క్యూసెక్కుల వరద నీరు వస్తోంది. పాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 20.175 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 13.846 టీఎంసీల నీళ్లు ఉన్నాయి. ప్రాజెక్టు ఎగువ ప్రాంతంలో వర్షాలు లేక వరద తగ్గుముఖం పట్టడంతో ఒక్క మోటార్ ద్వారా నీటిని ఎత్తిపోస్తున్నారు.

రామడుగు మండలం లక్ష్మీపూర్ గాయత్రి పంప్ హౌస్ నుంచి మిడ్ మానేరులోకి ఒక మోటార్ ద్వారా 3,150 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోస్తున్నారు. గాయత్రీ పంప్‌హౌస్ నుంచి రాజరాజేశ్వర జలాశయానికి 13 టీఎంసీల నీటిని తరలించినట్లు అధికారులు తెలిపారు. మిడ్‌మానేరు నీటి నిల్వ సామర్థ్యం 27.54 టీఎంసీలకు గాను ప్రస్తుతం 17.15 టీఎంసీల మేర నీరు నిల్వ ఉంది. ఇల్లంతకుంట మండలంలోని అనంతగిరి గ్రామ సమీపంలోని అన్నపూర్ణ రిజర్వాయర్‌లో 1.22 టీఎంసీల నీరు చేరింది. 3.5 టీఎంసీల సామర్థ్యం ఉన్న అన్నపూర్ణ రిజర్వాయర్‌లో రెండు పంపుల ద్వారా 6,400 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోస్తున్నారు. అన్నపూర్ణ రిజర్వాయర్ నుంచి 6600 క్యూసెక్కుల నీటిని సిద్దిపేట జిల్లాలోని రంగనాయకసాగర్‌కు విడుదల చేస్తున్నారు.

కాకతీయ కాలువకు కొనసాగుతున్న నీటి విడుదల

జగిత్యాల: వానాకాలం పంటల సాగు కొరకు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి కాకతీయ కాలువకు నీటి విడుదలను శుక్రవారం అధికారులు కొనసాగించారు. ప్రాజెక్టు నుంచి కాకతీయ కాలువకు 3,000 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ఎస్సారెస్పీలోకి 3,793 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు నీటి నిల్వ 80.5 సామర్థ్యానికి ప్రస్తుతం 47.25 టీఎంసీల నీరు ఉంది. గత యేడాది ఇదే సమయానికి ప్రాజెక్టులో 76.894 టీఎంసీల నీరు నిల్వ ఉంది. కాకతీయ కాలువకు 3 వేల క్యూసెక్కులు, సరస్వతీ కాలువకు 10 క్యూసెక్కులు, లక్ష్మీ కాలువకు 50 క్యూసెక్కులు, మిషన్ భగీరథకు 231 క్యూసెక్కులు విడుదల అవుతున్నాయి.

మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో శిశువు మృతి


ఆందోళన చేస్తున్న బాధిత కుటుంబ సభ్యులు

సుభాష్‌నగర్, ఆగస్టు 9: జిల్లా ఆసుపత్రి ఆవరణలోగల మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో శిశువు మృతి చెందిన సంఘటన జరిగింది. వైద్యులు సిబ్బంది కారణమంటూ బంధువులు ఆందోళన చేశారు. పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలం పెద్దాపూర్‌కు చెందిన పల్లె ప్రదీప్ తన భార్య లావణ్యను కాన్పు కోసం ఈనెల 8న మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో చేర్పించాడు. అడ్మిట్ చేసిన రోజునే నొప్పులు వచ్చినప్పటికీ ప్రసవం చేయలేదని ఆరోపించారు. శుక్ర వారం ఉదయం ఆరు గంటలకు ఆపరేషన్ చేయగా ఆడ శిశువుకు జన్మనిచ్చిందని తెలిపా రు. అయితే నొప్పులు వచ్చినపుడు కాకుండా ఆలస్యంగా ఆపరేషన్ చేయడంతో గర్భంలో ఉన్న శిశువు మల మూత్రాలు మింగడం వల్ల పాప చనిపోయిందని ఆరోపించారు. డాక్టర్లు, సిబ్బంది ఆలస్యం చేయడం వల్లనే తమ పాప చనిపోయిందని ఆసుపత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని బాలిక మృతి


బాలిక మృతదేహం

శంకరపట్నం, ఆగస్టు 9: శంకరపట్నం మండలం కేశవపట్నం పోలీస్‌స్టేషన్ సమీపంలో కరీంనగర్-వరంగల్ రహదారిపై తెల్లవారు జామున గుర్తు తెలియని వాహనం ఢీకొని గుర్తు ఒక బాలిక మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రోడ్డు ప్రమాదంలో ఓ బాలిక తీవ్రంగా గాయపడిందని కేశవపట్నం కారోబార్ ఉదయం సమాచారం అందించారని తెలిపారు. సంఘటన స్థలానికి వెళ్లి చూడగా అప్పటికే బాలకను హుజూరాబాద్ ప్రభుత్వాస్పత్రికి తరలించారని తెలిసిందని వారు తెలిపారు. మృతి చెందినట్లు సమాచారం తెలుసుకొని మార్చురీకి వెళ్లి పరిశీలించామని తెలిపారు. బాలిక వయస్సు 15 నుంచి 16 సంవత్సరాలు ఉంటుందని, ఆమె మతిస్థిమితం సరిగా లేనట్లుగా తెలుస్తోందని పోలీసులు తెలిపారు. కేశవపట్నం గ్రామపంచాయతీ సెక్రెటరీ నర్సయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కొత్తపల్లి రవి తెలిపారు.

కొండగట్టు అంజన్న సన్నిధిలో శ్రావణ సప్తాహం

మల్యాల, ఆగస్టు 9: శ్రావణ సప్తాహ ఉత్సవాల్లో భాగంగా కొండగట్టు ఆంజనేయ స్వామి సన్నిధిలో శుక్రవారం స్వామి వారికి రామరక్ష స్తోత్ర అభిషేకం, గులాబీ అర్చన, వేంకటేశ్వరస్వామి, అమ్మవారికి అభిషేకార్చన, నాగేంద్రునికి ప్రత్యేక అభిషేకం చేశారు. అమ్మవారికి సహస్రనామ కుంకుమార్చన, ఓడి బియ్యం, వెంకటేశ్వర స్వామికి సేవా నిర్వహించారు. అనంతరం భాగవతం హరికథ చెప్పారు. ఆలయ అధికారులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.


ప్రత్యేక అలంకారంలో స్వామివారు

జాతీయ పతాకం ఎగురవేసి దేశభక్తిని చాటాలి

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్



భగత్‌నగర్, ఆగస్టు 9: ప్రతీ ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తిని చాటాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. పార్లమెంట్ సమావేశాల్లో ఉన్న బండి సంజయ్‌కుమార్ శుక్రవారం పార్లమెంట్ పరిధిలోని బీజేపీ శ్రేణులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలు జెండాలు, ఎజెండాలు పక్కన పెట్టి ప్రతీ ఇంటికి వెళ్లి జాతీయ జెండాను ఎగిరేలా ప్రజలను చైతన్య పరచాలన్నారు. పోలింగ్ బూత్ కమిటీ మొదలు రాష్ట్ర స్థాయినాయుడి వర కు దేశభక్తిని ప్రజల్లో పెంపొందించడమే లక్ష్యంగా పని చేయాలన్నారు. ప్రతీ ఒక్కరు ప్రధాని మోదీ సహా దేశ భక్తుల ఫొటోలు వాట్సాప్ డీపీలుగా పెట్టుకోవాలన్నారు. పోలింగ్ బూత్ అధ్యక్షులు తప్పనిసరిగా బూత్ పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి జాతీయ జెండా కొనేలా చేసి పంద్రాగస్టు రోజు ఆయా ఇళ్లపై ఎగురవేసేలా అవగాహన కల్పించాలన్నారు. వంద మందికి సందేశాలు పంపించాలన్నారు. నియోజకవర్గ పరిధిలోని జాతీయ నేతల విగ్రహాలను శుద్ధి చేయాలన్నారు. ఈ నెల 12న ఉదయం పది గంటలకు కరీంనగర్‌లో నిర్వహించే తిరంగాయాత్రలో తాను పాల్గొంటానని బండి సంజయ్ తెలిపారు. పార్లమెంట్ ఎన్ని కల్లో 80 శాతం పైగా ఓట్లు పోలైన పోలింగ్ బూత్‌ల ఎంపిక పూర్తయిందని ఆ బూత్ కమిటీలను సన్మానించడంతో పాటు నగదు ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు.

నేడు రాష్ట్రానికి కేంద్ర మంత్రి : కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ శనివారం హైదరాబాద్‌కు రానున్నారు. ఆదివారం కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని పలు కార్యక్రమాల్లో పాల్గొనడంతో పాటు, అభివృద్ధి పనులను ప్రారంభించనున్నట్లు కేంద్ర మంత్రి కార్యాలయ వర్గాలు తెలిపాయి.

రహదారిపై పడుకుని దివ్యాంగుడి నిరసన

మురికి కాలువ నిర్మాణం చేపట్టాలని వేడుకోలు


రహదారిపై పడుకొని రాజగంగారాం నిరసన

మల్లాపూర్, ఆగస్టు 9 :మండలంలోని ముత్యంపేట గ్రామానికి చెందిన రాజగంగారాం అనే దివ్యాంగుడు ఇంటి ఎదుట డ్రయినేజీ నిర్మాణం చేపట్టాలని శుక్రవారం గ్రామంలోని ప్రధాన రహదారిపై పడుకుని నిరసన తెలిపాడు. గ్రామంలో తన ఇంటి ముందు మురికి కాలువ కోసం తవ్విన గుంత రోజులు గడుస్తున్నా ఎలాంటి పనులూ చేపట్టకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నానని ఆవేదన వ్యక్తం చేస్తూ రహదారిపై పడుకుని నిరసన తెలిపాడు. దీంతో గ్రామంలో సుమారు అరగంట పాటు రోడ్డుకు ఇరువైపుల వాహనాలు ఎక్కడి అక్కడే నిలిచి ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఇంటి ముందు ఏడాది క్రితం మురికికాలువ కోసం గుంతను తవ్వారని తెలిపాడు. దివ్యాంగుడినైన తాను ఇంటిలోంచి బయటకు రావాలన్నా పోవాలన్నా కష్టంగా ఉందన్నాడు. త్వరగా నిర్మాణం చేపట్టాలని అధికారులు, ప్రజా ప్రతినిధుల చుట్టూ తిరుగుతున్నా ఎవరు పట్టించుకోవడం లేదని వాపోయాడు. ఇటీవల ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లి చెప్పినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. అయినా ఎవరు పట్టించుకోకపోవడంతో రోడ్డుపై పడుకున్నట్లు తెలిపాడు. విషయం తెలుసుకున్న రెవెన్యూ పోలీసు అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని సమస్యను త్వరలోనే పరిష్కరించేలా కృషి చేస్తామని తెలపడంతో నిరసన విరమించాడు.


రాజగంగారాం ఇంటి ఎదుట తవ్విన గుంత

భూతగాదాలతో మహిళపై దాడి

ముగ్గురిపై కేసు

మల్యాల, ఆగస్టు 9: భూతగాదాల నేపథ్యంలో ఓ మహిళపై ముగ్గురు దాడికి పాల్పడగా తీవ్ర గాయాల పాలు కావడంతో దాడికి కారకులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేష్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మ్యాడంపల్లికి చెందిన చిర్ర రాయమల్లు కుటుంబానికి తన వదిన చిర్ర మల్లవ్వ కుటుంబానికి కొంత కాలంగా భూతగాదాలు ఉన్నాయి. ఈ క్రమంలో మల్లవ్వ భూమిని రాయమల్లు దున్నిస్తున్నారనే సమాచారంతో మల్లవ్వ కూతురు వేములవాడ మండలం మారుపాకకు చెందిన పడిగెల బాబాయి శుక్రవారం భూమి వద్దకు వచ్చింది. దీంతో రాయమల్లు అతని భార్య మల్లవ్వ వాళ్ల కొడుకు మనోహర్ అక్కడకు వచ్చిన బాబాయిని దూషించడమే కాకుండా మనోహర్ ఆమే తలను ట్రాక్టర్‌కు బాదడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. దీంతో బాధితురాలు ఫిర్యాదు మేరకు దాడికి పాల్పడిన ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

వైభవంగా నాగుల పంచమి వేడుకలు



సిరిసిల్లలో పుట్ట వద్ద పూజలు చేస్తున్న మహిళలు

సిరిసిల్ల, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): సిరిసిల్లలో నాగుల పంచమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండే పట్టణంలోని దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివనగర్ శివాలయం, సాయిబాబా దేవాలయాల, అంబభవాని, మడలేశ్వరస్వామి దేవాలయంలో పాటు, శాంతినగర్, పద్మనగర్, బోనాల, సర్దాపూర్, పెద్దూర్, బీవైనగర్, తారకరామానగర్, సుందర్యనగర్ తదితర ప్రాంతాల్లోని దేవాలయాల వద్ద ఉన్న పుట్టల వద్ద మహిళలు పూజలు నిర్వహించి పుట్టలో పాలు పోశారు.

ఇల్లంతకుంట: మండలంలోని పలు గ్రామాలలో నాగులపంచమి వేడుకలను మహిళలు భక్తిప్రపత్తుల మధ్య జరుపుకున్నారు. గ్రామాల సమీపంలోని పాములపుట్టలలో పాలుపోసి తమ భక్తిని చాటుకున్నారు.

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంతోపాటు గ్రామాల్లో నాగుల పంచమి వేడుకలు శుక్రవారం అత్యంత వైభవంగా జరిగాయి.

గంభీరావుపేట: మండలంలోని పలు గ్రామాల్లో నాగులపంచమిని మహిళలు భక్తిప్రపత్తుల మధ్య నిర్వహించారు.

వీర్నపల్లి: మండలంలో నాగుల పంచమి వేడుకలను శుక్రవారం భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో మహిళలు పాము పుట్టల వద్ద ప్రత్యేక పూజలు చేశారు.

చందుర్తి: మండలంలోని వివిధ గ్రామాల్లో నాగుల పంచమి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మండల కేంద్రంలోని మార్కండేయ ఆలయంలోని పుట్ట వద్దకు పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చి పూజలు చేశారు.

కోనరావుపేట : కోనరావుపేట మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో శుక్రవారం నాగుల పంచమి వేడుకలను మహిళలు ఘనంగా నిర్వహించారు. పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు.

రుద్రంగి: మండలంలోని గండి వేంకటేశ్వర్లు ఆలయం, శివాలయంలో పుట్టల వద్ద మహిళలు పాలు పోసి నాగదేవతకు మొక్కులు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.



సిరిసిల్లలో పూజలు చేస్తున్న మహిళలు



మొక్క నాటుతున్న చైర్‌పర్సన్ జిందం కళ

సిరిసిల్ల, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళాచక్రపాణి అన్నారు. శుక్రవారం స్వచ్ఛదనం - పచ్చదనంలో భాగంగా వనమహోత్సవం నిర్వహించారు. సిరిసిల్లలో నర్సింగ్ కళాశాల విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ మొక్కలు నాటడంతో పాటు వాటి ఎదుగుదల దోహదపడినప్పుడే విజయం సాధిం చినట్లు అవుతుందన్నారు. చెట్ల వృద్ధిరేటు పెరిగితే ప్రజలు ఆసుపత్రికి వెళ్లే అవసరం ఉండదన్నారు. గత ప్రభుత్వంలో తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హరితహారం కార్యక్రమాన్ని చేపట్టి పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేశారన్నారు. అదే విధంగా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమం చేపట్టడం మంచి పరిణామమని అన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మీర్జా పసత్ అలీ బేగ్, కౌన్సిలర్లు భూక్య రెడ్డినాయక్, అడ్డగట్ల మాధవి, కుడిక్యాల రవి, అకునూరి విజయనిర్మల, అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ అడ్డగట్ల మురళి, మాజీ డైరెక్టర్ శ్రీకాంత్‌గౌడ్, డీఈ ప్రసాద్, ఏఈ నర్సింహస్వామి, ఆర్వో రామ్మోహన్, టీపీఎస్ అభినవ్, శ్రావణి, రఘు, ఉమర్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

సిరిసిల్ల క్రైం: పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నపుడే ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందిస్తామని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. శుక్రవారం సిరిసిల్ల టౌన్ పోలీస్‌స్టేషన్‌లో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్‌లలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతీ ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటాలన్నారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి, టౌన్ సీఐ కృష్ణ, ఎస్సై శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని మండల ప్రత్యేక అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ అన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతో పాటు గొల్లపల్లి, నారాయణపూర్, దుమాల, అక్కపల్లి, అల్మాస్‌పూర్ తదితర గ్రామాల్లో స్థానిక అధికారులు, నాయకులతో కలిసి శుక్రవారం మొక్కలను నాటారు. పూలు, పండ్ల మొక్కలను నాటడంతో బహుళ ప్రయోజనాలు ఉంటాయన్నారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, ఎంపీడీవో సత్తయ్య, ఈజీఎస్ ఏపీవో కొమురయ్య ఆయా శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

వీర్నపల్లి: వీర్నపల్లి మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో అధికారులు నాయకులతో కలిసి మొక్కలు నాటారు. ఎంపీడీవో రఘురాం, ఇన్‌చార్జి తహసీల్దార్ మారుతి రెడ్డి, అటవీశాఖ సెక్షన్ అధికారులు సక్కారం, రంజిత్ కుమార్, పద్మలత, ఎస్సై ఎల్లాగౌడ్ పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: స్వచ్ఛదనం పచ్చదనంలో భాగంగా శుక్రవారం మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ నయిమొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: తంగళ్లపల్లి మండల పరిషత్ ఆవరణలో మనోహత్సవాన్ని నిర్వహించారు. ఆర్డీవో రమేష్‌తోపాటు అధికారులు, విద్యార్థులు, నాయకులు, మొక్కలు నాటారు. ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఎంపీవో మీర్జా హైమద్ నాయకులు పాల్గొన్నారు.

రుద్రంగి: మండల ప్రత్యేక అధికారి రాదాబాయి శుక్రవారం మండలంలో మొక్కలు నాటారు. ఎంపడీవో నటరాజ్, కార్యదర్శి రామ్‌దాస్ తదితరులు పాల్గొన్నారు.



సిరిసిల్లలో మొక్కనాటి నీరు పోస్తున్న ఎస్పీ

ఎస్జీటీలకు కల్గిన నష్టాన్ని సరి చేయాలి

తంగళ్లపల్లి, ఆగస్టు 9: ఎస్జీటీలకు కలిగిన నష్టాన్ని సరిచేయాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు దోర్నాల భూపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం తంగళ్లపల్లి మండలంలో టీపీటీఎఫ్ సభ్యత్వ నమోదు సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి మరింత ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఉపాధ్యాయుల ఉమ్మడి సర్వీస్ రూల్స్‌ను సాధించడం లో ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. బీఈడీ అర్హత గల ఎస్జీటీలకు పీఎస్ హెచ్ఎంలలో పదోన్నతులకు అవకాశం కల్పించాలన్నారు. టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పురం వాసుదేవ రావు, మల్లారపు పురుషోత్తం, మండల అధ్యక్షులు బండి ఉపేందర్, శ్రీనివాస్ రాజు, మధుసూదన్, మిరాల వెంకటి పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

ముస్తాబాద్, ఆగస్టు 9 : ఆదర్శ పాఠశాల, కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు అన్నారు. ముస్తాబాద్ మండల కేంద్రంలో పీఆర్టీయూ ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులకు 010 ద్వారా వేతనాలను చెల్లించాలన్నారు. మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శి శివశంకర్ పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

సిరిసిల్ల టౌన్: సిరిసిల్లలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 18న నిర్వహించనున్న చండీ మహాయాగానికి రావాలని శుక్రవారం వేములవాడలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు సిరిసిల్ల పట్టణ పద్మశాలి సంఘం నాయకులు ఆహ్వాన పత్రికను అందజేశారు. పద్మశాలి సంఘం అధ్యక్షుడు గోలి వెంకటరమణ, సంఘం సిరిసిల్ల పట్టణ ప్రధాన కార్యదర్శి మండల సత్యం, ఉపాధ్యక్షుడు గాజుల బాలయ్య, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు తార, పట్టణ అధ్యక్షురాలు కామని వనిత పాల్గొన్నారు.

● సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రిలో గంభీరావుపేట మండలం సముద్ర లింగాపూర్‌కు చెందిన బద్దీపడిగే మానసకు శుక్రవారం అత్యవసరంగా ఏ పాజిటివ్ రక్తం అవసరమైంది. విషయం తెలుసుకున్న టీఎస్ఎస్ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షుడు మోతె రాజిరెడ్డి స్పందించి రక్తం ఇచ్చారు.

● సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శుక్రవారం సిరిసిల్ల పట్టణం 13వ వార్డుకు చెందిన బాధితురాలికి వార్డు కౌన్సిలర్ జాగీరు శైలుశ్రీకాంత్ గౌడ్ అందజేశారు. కార్యక్రమంలో వార్డు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

వేములవాడ టౌన్: వేములవాడ పట్టణంలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో కాంగ్రెస్ ప్రోటోకాల్ పాటించడం లేదని బీజేపీ పట్టణ అధ్యక్షుడు, కౌన్సిలర్ రేగుల సంతోష్ బాబు ఒక ప్రకటనలో విమర్శించారు. ఎంపీకి సమాచారం లేకుండా అభివృద్ధి పనులు చేపట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గత ప్రభుత్వ వైఖరినే కాంగ్రెస్ అవలంబిస్తోందని తెలిపారు.

వేములవాడ కల్చరల్: వేములవాడ రాజరాజేశ్వర స్వామివారి ఆలయంలోని హుండీలను ఈ నెల 13వ తేదీన లెక్కించనున్నట్లు ఆలయ ఈవో వినోద్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజన్న ఆలయ ఓపెన్ స్లాబ్‌లో ఉదయం 8 గంటలకు హుండీలను లెక్కించనున్నట్లు పేర్కొన్నారు.

రుద్రంగి: మండల కేంద్రానికి చెందిన మండల ముదిరాజ్ సంఘాల సభ్యులు శుక్రవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను వేముల వాడలోని ఆయన నివాసంలో కలిశారు. ముందుగా ఆది శ్రీనివాస్‌ను సన్మానించారు.

కోనరావుపేట: కొన్ని సంవత్సరాలుగా పాఠశాలలో మంచినీటి సౌకర్యం లేక ఉపాధ్యాయులు, విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. ఈ విషయమై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు తెలపగా బోరు బావికి నిధులు మంజూరు చేసి వేయించారు. వేసిన బోరును కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడుఎల్లయ్య శుక్రవారం ప్రారంభించారు.

● కోనరావుపేట మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యా ర్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. హెచ్ఎం శారదా వాణి, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

చందుర్తి : సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ తీర్పును నిరసిస్తూ న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా కార్యక్రమంకు చందుర్తి మండల తెలంగాణ మాల మహానాడు సంఘం నాయకుడు శుక్రవారం తరలి వెళ్లారు.

బోయినపల్లి, బోయినపల్లి మండలం విలాసాగర్‌లో నల్ల పోచమ్మ నూతన ఆలయ నిర్మాణానికి గ్రామస్థులు శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. ఆలయ నిర్మాణానికి మారం జగదీశ్వర్ విరాలన్ని అందించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఏనుగుల కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి : రోడ్డు మరమ్మతు చేపట్టాలని, ప్రమాదాలు నివారించాలని తంగళ్లపల్లి మండలం చింతల్‌ఠాణాకు చెందిన నాయకులు కోరారు. శుక్రవారం ఆర్డీవో రమేష్‌కు వినతి పత్రం అందజేశారు. చింతల్‌ఠాణా - చీర్లవంచ గ్రామాల మధ్య రోడ్డు పూర్తిగా దెబ్బతిందని, తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని కోరారు. మెడికొక్కుల చరణ్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ నారాయణ, కాంగ్రెస్ మండల నాయకులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడిని ఖండిస్తూ ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో బీజేపీ నాయకులు శుక్రవారం రాత్రి కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. స్థానిక పాత బస్టాండ్ నుంచి కొత్త బస్టాండ్ వరకు ప్రదర్శనగా వెళ్లారు. జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు కార్యక్రమంలో నాయకులు జితేందర్, వేణు, రవి తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ రూరల్ : నమిలిగుండుపల్లి గ్రామంలో బస్సు రూట్ వసతిని కల్పించిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు విద్యార్థులు, గ్రామస్థులు శుక్రవారం క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి లక్ష్మిరాజం, ఎంపీడీవో శ్రీనివాస్, వేములవాడ బస్సు డిపో మేనేజర్ శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

సిరిసిల్ల రూరల్: ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరంగా మారిందని 8వ వార్డు కౌన్సిలర్ చెన్నమనేని కీర్తి కమలాకర్‌రావు అన్నారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 8వవార్డు పెద్దూర్‌కు చెందిన పలువురికి మంజూరైన సీఎమ్మార్ఎఫ్ చెక్కులను శుక్రవారం అందజేశారు. పార్టీ సీనియర్ నాయకులు చెన్నమనేని కమలాకర్‌రావు, వార్డు అధ్యక్షుడు మంగ ప్రశాంత్, కాంగ్రెస్ ఎస్సీసెల్ జిల్లా కన్వీనర్ మంగ కిరణ్‌కుమార్, పట్టణ ఉపాధ్యక్షుడు తిరుపతిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: మారుమూల ప్రజలు మీ సేవ సెంటర్ సేవలను వినియోగించుకోవాలని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గజ్జెల రాజు అన్నారు. ముస్తాబాద్ మండలం గూడెంలో నూతనంగా ఏర్పాటు చేసిన మీసేవ సెంటర్‌ను శుక్రవారం ప్రారంభించారు. మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: తంగళ్లపల్లి మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలను మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎగుర్ల ప్రశాంత్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్, నాయకులు చుక్క శేఖర్, మునిగల రాజు పాల్గొన్నారు.

● తంగళ్లపలి మండలం బద్దనపల్లి, జిల్లెల్ల, బస్వాపూర్ గ్రామాల్లో మాదిగ సామాజిక వర్గం ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి శుక్రవరా క్షీరాభిషేకం చేశారు. ఈనెల 13వ తేదీన మందకృష్ణ మాదిగ ఢిల్లీ నుంచి హైదరా బాద్ వస్తున్నారని, భారీ స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు.

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట మండలం రాచర్లగొల్లపల్లి గ్రామంలోని లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను స్థానిక బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం పంపిణీ చేశారు.

ఇల్లంతకుంట: చేపపిల్లల పంపిణీని వెంటనే చేపట్టాలని మత్స్యకార సొసైటీ సభ్యుడు కూనబోయిన రఘు ఒక ప్రకటనలో కోరారు.

డీజీపీని కలిసిన సిరిసిల్ల న్యాయవాదులు

సిరిసిల్ల క్రైం, ఆగస్టు 9: జిల్లాకు చెందిన న్యాయవాదులు శుక్రవారం హైదరాబాద్‌లో డీజీపీ రవి గుప్తాను కలిశారు. పోలీసులు కోర్టు ఉత్తర్వులను బేఖాతరు చేస్తున్నారని తొమ్మిది రోజులుగా సిరిసిల్ల కోర్టులో విధులు బహిష్కరిస్తూ న్యాయవాదులు ఆందోళనలు చేస్తున్నారు. శుక్రవారం డీజీపీని కలిసి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు డీజీపీ సానుకూలంగా స్పందించినట్లు బార్ అసోసియేషన్ కార్యదర్శి వెంకటి తెలిపారు. రాష్ట్ర బార్ అసోసియేషన్ ఫెడరేషన్ అధ్యక్షుడు కొండల్‌రెడ్డి, సీనియర్ న్యాయవాదులు వసంతం, రమాకాంతరావు, బొంపెల్లి రవీందర్‌రావు, కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

విదేశీయుల పర్యటనపై ప్రత్యేక పోలీసుల ఆరా?

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 9: ఎల్లారెడ్డిపేట మండలం గుండారంలో రెండు రోజుల పాటు పర్యటించిన విదేశీయుల బృందంపై ప్రత్యేక పోలీసులు శుక్రవారం ఆరా తీసినట్లు తెలిసింది. సింగపూర్ నుంచి వచ్చినవారి వివరాలను సేకరించినట్లు సమాచారం. మైత్రీ బుద్ధ సంస్థ సభ్యుల పేరిట గ్రామంలో పలు కార్యక్రమాలు చేపట్టడంతోపాటు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొంది కోలుకున్న ఓ ప్రజాప్రతినిధి ఇంటికి చేరుకుని దీవెనలను అందించారని గుర్తించినట్లు తెలిసింది. విదేశీ బృందం సభ్యుల వివరాలను సేకరించిన ప్రత్యేక పోలీసు అధికారులు కేంద్ర దర్యాప్తు సంస్థకు అప్పగించినట్లు సమాచారం.

విద్యార్థులు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

సిరిసిల్ల రూరల్, ఆగస్టు 9 : విద్యా రంగాన్ని రక్షించుకోవడానికి విద్యార్థులు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శనిగరపు రజనీకాంత్ పిలుపునిచ్చారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులు శుక్రవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని మండిపడ్డారు. విద్యావ్యవస్థపై ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై ఉద్యమాలను చేపట్టాలన్నారు. కేంద్ర, రాష్ట్రా ప్రభుత్వాలు విద్యరంగానికి తగిన నిధులు కేటాయించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లతోపాటు ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మంద అనిల్‌కుమార్, మల్లారపు ప్రశాంత్, ఉపాధ్యక్షుడు కుర్ర రాకేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

బుద్ధదేవ్ భట్టాచార్యకు నివాళి

సిరిసిల్ల రూరల్, అగస్టు : సీపీఎం పొలిట్‌బ్యూరో మాజీ సభ్యుడు, పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య మరణించడం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు స్కైలాబ్‌బాబు అన్నారు. సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట శుక్రవారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుద్ధదేవ్ భట్టాచార్య చిత్రపటానికి పూలమాలలువేసి నివాళ్లు అర్పించారు. జిల్లా కార్యదర్శి మూషం రమేష్, జిల్లా కమిటీ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి, కోడం రమణ, ఎరవెల్లి నాగరాజు, విమల, సూరం పద్మ, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్ ప్రారంభం

చందుర్తి, ఆగస్టు 9: మండలంలోని నర్సింగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్‌ను ప్రారంభించినట్లు ఓపెన్ స్కూల్ సొసైటీ జిల్లా కోఆర్డినేటర్ నాగేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జితేందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. చదువును మధ్యలోనే ఆపేసి 14 సంవత్సరాలు నిండిన వారు ఎవరైనా మళ్లీ పదో తరగతి చదువుకునే అవకాశం ఉందన్నారు. ఇంటర్ ఉత్తీర్ణత పొందలేని వారు కూడా మళ్లీ ఇంటర్ విద్యను ఇక్కడ పూర్తి చేయవచ్చన్నారు. మహిళలు అనేక రకాల వృత్తి వ్యాపార రంగాల్లో ఉన్న వారికి, ఉద్యోగులకు, ప్రజాప్రతినిధులకు, వివిధ సంఘ సభ్యులకు మరియు సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి ఇదొక సువర్ణ అవకాశం అన్నారు. సెలవు దినాల్లో మాత్రమే తరగతులు నిర్వహించబడతాయన్నారు. సెప్టెంబరు 10వ తేదీ వరకు అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.

గంజాయి తరలిస్తున్న ఇద్దరి అరెస్ట్



అరెస్ట్ చూపిస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్

సిరిసిల్ల క్రైం, ఆగస్టు 9: గంజాయి తరలిస్తున్న ఇద్దరిని అరెస్టు చేసినట్లు, మరోవ్యక్తి పరారీలో ఉన్నట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. తంగళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన క్రాంతి వివిధ ప్రాంతాల నుంచి గంజాయి తెప్పించి విక్రయిస్తున్నాడు. ఇందులో భాగంగానే అదిలాబాద్ జిల్లా గాయిదిగూడ మండలంలోని రూపావాడ గ్రామానికి చెందిన మాడవి దిగంబర్, తుంరామ్ అమృతరావు గంజాయిని క్రాంతికి అమ్మడానికి తంగళ్లపల్లికి వస్తున్నారు. అంబా దేవాలయం వద్ద తంగళ్లపల్లి ఎస్సై సుధాకర్ ఆధ్వర్యంలో అదుపులోకి తీసుకున్నారు. విచారించగా వారి వద్ద గంజాయి లభించింది. గంజాయి విక్రయించడానికి వచ్చిన ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని, తంగళ్లపలికి చెందిన క్రాంతి పరారీలో ఉన్నాడని ఎస్పీ పేర్కొ న్నారు. వారి వద్ద 3 కిలోల గంజాయి, రెండు మొబైల్స్‌ను స్వాధీనం చేసుకున్నామన్నారు. జిల్లాలో గంజాయికి సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే డయల్ 100కు లేదా 8712656392కు తెలియజేయాలన్నారు. సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, రూరల్ సీఐ మొగిలి ఉన్నారు.

పెద్దాపూర్ గురుకులంలో విద్యార్థి మృతి

- రాచర్లబొప్పాపూర్, మర్రిగడ్డలో విషాదం

ఎల్లారెడ్డిపేట/చందుర్తి, ఆగస్టు 9: జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం పెద్దాపూర్ గురుకులంలో విద్యార్థి మృతి చెందడంతో శక్రవారం స్థానికంగా విషాదం నెలకొంది. ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్లబొప్పాపూర్‌కు చెందిన ఉచ్చిడి సుగుణ-నర్సింహారెడ్డి దంపతుల చిన్న కూతురు ప్రియాంకకు చందుర్తి మండలం మర్రిగడ్డలోని కృష్ణారెడ్డితో 13 ఏళ్ల కిందట వివాహమైంది. కొంత కాలం అత్తగారింటి వద్ద ఉన్నారు. కొడుకు అనిరుధ్‌తో కలిసి నాలుగేళ్ల కిందట ఎల్లారెడ్డిపేటకు చేరుకున్నారు. స్థానికంగా ఓ గదిని అద్దెకు తీసుకొని ఉంటున్నారు. ఈ క్రమంలో మూడేళ్ల కిందట కృష్ణారెడ్డి గల్ఫ్ వెళ్లాడు. అనిరుధ్‌ను గతేడాది పెద్దాపూర్‌లోని గురుకులం పాఠశాలలో చేర్పించారు. ఆరో తరగతి చదువుతున్న అనిరుధ్‌తోపాటు మరో విద్యార్థి గురువారం రాత్రి అస్వస్థతకు గురయ్యారు. పాఠశాల సిబ్బంది ఆసుపత్రికి తరలించారు. చికిత్స అందిస్తున్న క్రమంలో అనిరుధ్ చనిపోయాడు. పాము కాటుతో మృతి చెందాడని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. గల్ఫ్‌లో ఉంటున్న విద్యార్థి తండ్రి కృష్ణారెడ్డి రాక కోసం నిరీక్షిస్తున్నారు.

మరోవైపు విద్యార్థి అనిరుధ్ స్వగ్రామమైన చందుర్తి మండలం మర్రిగడ్డలోనూ విషాదం నెలకొంది.

సామాజిక సేవతో గుర్తింపు



వైకుంఠ రథాన్ని అప్పగిస్తున్న ఎమ్మెల్యే

ఇల్లంతకుంట, ఆగస్టు 9: సామాజిక కార్యక్రమాల ద్వారా గుర్తింపు లభిస్తుందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మండలంలోని రేపాక గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు గుండ్రెడ్డి భరత్‌రెడ్డి సమకూర్చిన వైకుంఠ రథాన్ని శుక్రవారం గ్రామ పంచాయతీకి అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో వైకుంఠ రథాలు ఉంటే ఇబ్బందులు తొలగిపోతాయన్నారు. రేపాక గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వం నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి అందినప్పుడే అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. అనంతరం గ్రామంలో మొక్కలు నాటారు. ప్రత్యేకాధికారి రమేష్, మాజీ ఎంపీపీలు రమణారెడ్డి, అయిలయ్య, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు అంతగిరి వినయ్‌కుమార్, అధికార ప్రతినిధి పసుల వెంకటి, నాయకులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ టీఎస్ సభ్యత్వ నమోదు ప్రారంభం

చందుర్తి, ఆగస్టు 9: చందుర్తి మండల పీఆర్టియు శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదును శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా పీఆర్టియు టిఎస్ ప్రధాన కార్యదర్శి ఎడ్ల కిషన్ మాట్లాడుతూ మండలంలోని మూడపల్లి, నర్సింగాపూర్, మరిగడ్డ, చందుర్తి, జోగాపూర్, సనుగుల,ఆశి రెడ్డి పల్లె, తిమ్మాపూర్ తదితర గ్రామాలలోని పాఠశాలల్లో ఉపాధ్యాయుల పీఆర్టియు టిఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. త్వరలోనే రాష్ట్ర శాఖ ఏకీకృత సర్వీసులను సాధించి అర్హులైన ఉపాధ్యాయులకు ఎంఈఓ, డిప్యూటీఈవో ప్రమోషన్లు ఇప్పించడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ, అధ్యక్షులు పుప్పాల శ్రీనివాస్ చారి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు మాడిశెట్టి మహేష్, జిల్లా ఉపాధ్యక్షులు మల్లారెడ్డి పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు హర్షణీయం

గంభీరావుపేట, ఆగస్టు 9: పభుత్వం చొరవ చూపి ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు పూర్తి చేయడం హర్షణీయమని టీఆర్‌టీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్న గారి నారాయణ అన్నారు. శుక్రవారం గంభీరావుపేట మండలంలోని వివిధ పాఠశాలల్లో టీఆర్‌టీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పది సంవత్సరాల కాలంగా పెండింగ్ ఉన్న ఉపాధ్యాయ పదోన్నతులు కల్పించడం ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్ నియామకం, కరెంటు బిల్లుల బాధ్యత తీసుకోవడం వంటివాటిపై ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. గంభీరావుపేట మండల అధ్యక్షుడు ముత్తయ్య గారి నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి చిట్టంపల్లి బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్రవాహనం అదుపుతప్పి యువకుడి మృతి

చందుర్తి, ఆగస్టు 9: చందుర్తి మండలం మూడపల్లి శివారులో ద్విచక్రవాహనం అదుపుతప్పి కల్వర్టును ఢీకొని కాలువలో పడడంతో యువకుడు మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల, గ్రామస్థుల కథనం ప్రకారం... జోగాపూర్ గ్రామానికి చెందిన బుర్ర వెంకటేష్ (30) జీవనోపాధి కోసం వేములవాడ రూరల్ మండలంలోని వట్టెంలలో 3 సంవత్సరాల నుంచి ఉంటున్నాడు. ఈ నెల 7న చందుర్తి పోలీస్ స్టేషన్‌లో ఓ కేసు విషయంలో కండిషన్ బెయిల్‌లో భాగంగా స్టేషన్‌లో హాజరై, జోగాపూర్‌కు వెళ్లాడు. అదే రోజు రాత్రి వర్షంలో వట్టెంలకు వెళ్తుండగా మూడపెల్లి శివారులోని కల్వర్టును ఢీకొని బైక్‌తోపాటు కాలువలో పడిపోయాడు. వెంకటేష్ తిరిగి ఇంటికి రాకపోవడంతో భార్య కావ్య తన వెంకటేష్ కనిపించడం లేదని ఈనెల 8న వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో అదృశ్యం కేసు నమోదు చేశారు. శుక్రవారం ఉదయం బంధువులు గ్రామాల్లో సీసీ కెమెరాలను పరిశీలించడంతో పాటు వెతికారు. మూడపల్లి శివారులో కోరుట్ల - వేములవాడ ప్రధాన రహదారి పక్కన కాలువలో వెంకటేష్ మృతదేహం లభ్యమైంది. మృతుడి భార్య ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేపట్టినట్లు ఏఎస్సై బాపు తెలిపారు.

యువకుడి ఆత్మహత్య

కోనరావుపేట, ఆగస్టు 9: ఆర్థిక ఇబ్బందులతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన కోనరావుపేట మండల కేంద్రంలో చోటుచేసుకుంది మండల కేంద్రంలోని గొట్టి మహేష్ (35) కొన్ని రోజులుగా కడుపు నొప్పితో బాధపడుతున్నాడు. ఆస్పత్రికి వెళ్లినా నయం కాలేదు. ఆర్థిక ఇబ్బందుల వల్ల మెరుగైన వైద్యం చేయించుకోలేక మనోవేదన గురయ్యాడు. ఈ క్రమంలోనే గురువారం రాత్రి కుటుంబ సభ్యులు పడుకున్న తర్వాత రోజువారి లాగే కిచెన్ రూమ్‌లో పడుకొని ఉరేసుకున్నాడు. డోర్ తీయకపోవడంతో అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు తొలగించి చూసేసరికి ఉరేసుకొని ఉన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజశేఖర్ రెడ్డి తెలిపారు.

కుటుంబ కలహాలతో ఒకరి ఆత్మహత్య

రుద్రంగి, ఆగస్టు 9: మండల కేంద్రానికి చెందిన ఉప్పు సురేష్(32) కుటుంబ కలహాలతో మనస్తాపనికి గురై చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల వివరాల ప్రకారం రుద్రంగి మండల కేంద్రానికి చెందిన ఉప్పు సురేష్ కుటుంబ కలహాలతో మనస్తాపం చెందాడు. గురువారం స్కూటీపైన ఇంటి నుంచి వెళ్లిపోయాడు. తన స్నేహితులకు వాట్సాప్ ద్వారా ఫోన్ చేసి చనిపోతున్నట్లు తెలిపాడు. స్నేహితులు, కుటుంబ సభ్యులు ఎంత వెతికిన ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేశారు. ఎస్సై సిరిసిల్ల అశోక్ ఆధ్వర్యంలో పోలీసులు, కొందరి సహాయంతో గాలింపు చేపట్టారు. శుక్రవారం బుగ్గ రాజరాజేశ్వర ఆలయ సమీపంలోని ఆటవీ ప్రాంతంలోని ఓ చెట్టుకు సురేష్ ఉరేసుకున్నట్లు గుర్తించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

విషజ్వరంతో వృద్ధురాలి మృతి

వేములవాడ రూరల్, ఆగస్టు 9: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేటకు చెందిన ఐతం లక్ష్మి (63) విషజ్వరంతో శుక్రవారం మృతి చెందింది. స్థానికులు, కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం హన్మాజీపేట గ్రామానికి చెందిన ఐతం లక్ష్మి కొన్నిరోజులుగా జ్వరంతో బాధపడుతోంది. జ్వరం ఎంతకీ తగ్గకపోవడంతో కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌లో వేములవాడలోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న లక్ష్మి పరిస్థితి విషమించడంతో సాయంత్రం మృతి చెందింది.

స్ట్రెచర్‌పై నక్క వాగు దాటించిన 108 సిబ్బంది

వేములవాడ నుంచి హన్మాజీపేటకు చేరే మార్గంలో నక్కవాగుపై నిర్మాణంలో ఉన్న హైలెవల్ బ్రిడ్జి పక్కన ఏర్పాటు చేసిన తాత్కాలిక రోడ్డు వాగు ప్రవాహానికి కొట్టుకుపోయి బురదమయమైంది. వాహనం బురదలో దిగబడితే ఇబ్బందవుతుందని 108 సిబ్బంది వృద్ధురాలు ఐతం లక్ష్మిని స్ట్రెచర్‌పై వాగుదాటించారు. కుటుంబసభ్యులు వాగు వరకు వృద్ధురాలిని ఆటోలో తీసుకురాగా సిబ్బంది స్ట్రెచర్‌పై నక్కవాగు దాటించి అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు.

అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధం




మాట్లాడుతున్న బీఎస్ఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

సిరిసిల్ల టౌన్, ఆగస్టు 9: సిరిసిల్ల నియోజకవర్గం అభివృద్ధితోపాటు సిరిసిల్ల పద్మశాలి సామాజికవర్గానికి కేటీఆర్ అందించిన సంక్షేమంపై సిరిసిల్ల పట్టణం నేతన్న చౌక్ వద్ద బహరంగ చర్చకు సిద్ధమని బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బని హరీష్ అన్నారు. శుక్రవారం సిరిసిల్ల పట్టణం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమా వేశంలో మాట్లాడారు. సిరిసిల్ల పద్మశాలి సామాజిక వర్గానికి కేటీఆర్ఏమీ చేయ లేదన్న కాంగ్రెస్ నాయకులను కళ్లు ఉండి చూడ లేని వ్యక్తులుగా పరిగణిస్తామన్నారు. బీవండీ, సూరత్, షోలాపూర్ వంటి ప్రాంతాలకు సిరిసిల్ల కార్మికుల వలసలు ఆపాలని 2014లో కేటీఆర్ బతుకమ్మ చీరలు తీసుకొచ్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలలో దాదాపు 12 మంది నేత కార్మికులు ఉపాధి లేక ఆత్మహత్య చేసుకున్నారని, దానికి కాంగ్రెస్ ప్రభుత్వమే నైతిక బాధ్యతను వహించాలన్నారు.

అహంకారంతో మాట్లాడితే సహించం

సిరిసిల్ల అభివృద్ధి జరిగిందా లేదా అన్నది కాంగ్రెస్ నాయకుడు తెలుసుకొని మాట్లాడాలని, అధికారం ఉందని అహంకారంతో మాట్లాడితే సహించబోమని బీఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు వెంగళ శ్రీనివాస్ హెచ్చరించారు. శుక్రవారం సిరిసిల్ల పట్టణం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సిరిసిల్లలో నేత కార్మికుల ఆత్మహత్యలు జరుగుతుంటే కేటీఆర్ ఆలోచించి నేత కార్మికులకు పని కల్పిస్తూ తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ చీరలను అందించాలని ఈ పథకం తీసుకొచ్చారన్నారు. బీఆర్ఎస్వీ పట్టణ అధ్యక్షుడు షేక్ సికిందర్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ అఫ్రోజ్, కార్యదర్శి పవన్ పాల్గొన్నారు.

జాతీయ భావాన్ని పెంపొందించేందుకు హర్ ఘర్ తిరంగ్



మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ

వేములవాడ రూరల్, ఆగస్టు 9: ప్రతీ భారతీయుడి హృదయంలో జాతీయ భావాన్ని పెంపొందించేందుకు, దేశ స్వాతంత్రం కోసం అమరులైన స్వాతంత్య్ర సమరయోధుల త్యాగాలను రాబోయే తరాలకు తెలియజేసేందుకు హర్ ఘర్ తిరంగ్, తిరంగ్ ర్యాలీ నిర్వహించనున్నట్లు బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ తెలిపారు. వేములవాడలో శుక్రవారం నిర్వహించిన రూరల్ మండల బీజేపీ కార్యవర్గ సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 10, 11వ తేదీల్లో మండలంలోని గ్రామాల్లో స్వాతంత్య్ర సమరయోధుల విగ్రహాలను శుభ్రపరచి పుష్పాంజలి ఘటించాలన్నారు. 12వ తేదీన కరీంనగర్‌లో యువమోర్చా ఆధ్వర్యంలో నిర్వహించే తిరంగా ర్యాలీలో పాల్గొనాలన్నారు. 13,14వ తేదీల్లో గ్రామాల్లోని ప్రతీ ఇంటిపై జాతీయజెండా ఎగరవేసే కార్యక్రమాన్ని ప్రజలకు తెలియజేసేలా చొరవ తీసుకోవాలని కార్యకర్తలకు సూచించారు. బీజేపీ మండల అధ్యక్షుడు జక్కుల తిరుపతి, జిల్లా ప్రధానకార్యదర్శి రేగుల మల్లికార్జున్, హర్‌ఘర్ తిరంగ ఇన్‌చార్జి జింక అనీల్, మండల ప్రధాన కార్యదర్శులు చెట్టిపల్లి రవి కిషోర్, బురుపల్లి పరమేష్, నాయకులు పాల్గొన్నారు.

సిరిసిల్ల రూరల్: హర్‌ఘర్ తిరంగా అభ్యాన్ కార్యక్రమంలో భాగంగా రాజకీయ పార్టీలకు అతీతంగా ఇళ్లపై జాతీయ జెండా ఎగురువేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు, హర్‌ఘర్ తిరంగా అభ్యాన్ జిల్లా కో ఆర్డినేటర్ శీలం రాజు కోరారు. సిరిసిల్ల అర్బన్ పరిధిలోని రగుడు శివారులోని ఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం కార్యక్రమ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. పట్టణ ఇన్‌చార్జిగా ప్రభాకర్, కో-ఆర్డినేటర్‌లుగా మ్యాన రాంప్రసాద్, రాజు నియమించినట్లు ప్రకటించారు.

మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో మండల కన్వీనర్ దేశెట్టి శ్రీనివాస్ అధ్యక్షతన ఘర్‌తిరంగా అభియాన్ సన్నాహక సమావేశం నిర్వహించారు. జిల్లా కార్యదర్శి గజభీంకార్ చందు, మండల కన్వీనర్ దేశెట్టి శ్రీనివాస్, మండల ప్రధానకార్యదర్శి సంపత్, నాయకులు పాల్గొన్నారు.